
అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమరంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భూవనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్టణం
కనీక విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన తెలుగు భాషపై ప్రావీణ్యం జిల్లాలో టీంను నడిపిన అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ క్రింది నెంబర్‌లకు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 215 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ ఆదివారం 01 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# కారు.. సారు.. వినాయక చవితి తర్వాత జనంలోకి




**అక్షరవిజేత తెలంగాణ :** గత ఏడాది నుంచి తెలంగాణలో తీవ్ర సంక్షోభంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ఇటీవల కలిగిన అత్యంత పెద్ద ఉపశమనం.. అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై విడుదల కావడం. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టయి ఐదునెలలుపైగా తిహాడ్ జైలులో ఉన్నారు కవిత. ఆమె పిటిషన్ గతంలో పదేపదే నిరాకరణకు గురైంది. ఇప్పుడు బెయిల్ రావడంతో అధినేత కేసీఆర్ కు పెద్ద ఊరట దక్కింది. మరోవైపు డిసెంబరులో ఎన్నికల ఫలితాల అనంతరం కేసీఆర్ వెంటనే ఎర్రవల్లిలోని ఫాంహౌజ్ కు వెళ్లిపోయి కిందపడి గాయపడ్డారు. మార్చిలో కవిత అరెస్టయ్యారు. గాయం ఇబ్బంది పెడుతున్నా లోక్ సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేసీఆర్ కు ఆ ఫలితాలు కూడా అత్యంత నిరాశనే మిగిల్చాయి. ఈలోగా కాంగ్రెస్ ప్రభుత్వం హనీమూన్ సమయం (ఆరు నెలలు) కూడా ముగిసింది.

అయితే, అంతకుముందే కేసీఆర్ రైతుల సమస్యల పట్ల స్పందించారు. క్షేత్రస్థాయికి వెళ్లి పరామర్శించారు.

## కేసీఆర్ కనిపించారు.. నెల తర్వాత

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒక్క రోజే హాజరైన కేసీఆర్.. ఇక ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతానని ప్రకటించారు. ఆ రోజు మీడియా పాయింట్ దగ్గర తర్వాత మళ్లీ బాహ్య ప్రపంచానికి కనిపించలేదు. ఇటీవల కవిత ఫాంహౌజ్ కు వెళ్లి కలిసిన సందర్భంగా మాత్రమే కేసీఆర్ ను ప్రజలు చూశారు. అంటే నెల రోజుల విరామం తర్వాత. కాగా, ఇకపై ప్రజలకు మరింతగా దగ్గరగా ఉండేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు.

## చవితి తర్వాత

సెప్టెంబరు 10 నుంచి కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. 7న వినాయక చవితి ఉంది. అది పూర్తయ్యాక కేసీఆర్ ప్రజా క్షేత్రంలోకి వెళ్తారని చెబుతున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ జిల్లాల పర్యటన చేస్తారని చెబుతున్నారు. ప్రజలతో కలిసి ఉద్యమిస్తారని పేర్కొంటున్నారు. మరోవైపు కేసీఆర్ అధికారంలో లేకప్పటికీ.. ప్రజల నుంచి లేఖలు, ఫోన్లు, సందేశాలు వస్తున్నాయని.. బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో రేవంత్ ప్రభుత్వం పైనే ఎక్కువగా ఉన్నాయని అంటున్నాయి.

## హైడ్రాపై కేసీఆర్ అభిప్రాయం అదే..

ఎన్నికల హామీలను నెరవేర్చలేని రేవంత్ సర్కార్.. దాన్నుంచి దారి మళ్లించేందుకు, రాజకీయ నాయకుల నోరు నొక్కేందుకు హైడ్రాను తీసుకొచ్చిందని కేసీఆర్ అభిప్రాయపడుతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నేతలు చెబుతున్నారు. రుణ మాఫీపై రైతులు, ఇతర పథకాల అమలుపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని.. వారి తరఫున పోరాటానికే కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తున్నారని పేర్కొంటున్నారు. ఆయన పర్యటనకు సంబంధించి ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## పేరు 'కేసీఆర్ సమర శంఖం'

కేసీఆర్ సాగించే పర్యటనకు 'సమరశంఖం' పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. 6 గ్యారంటీల అమలు, అదుపుతప్పిన పాలనపై ఆయన శంఖం పూరిస్తారని చెబుతున్నారు.

# హెడ్‌క్వార్టర్స్‌ని విడిచి వెళ్లొద్దు..

### నీటిపారుదలశాఖ అధికారులకు మంత్రి ఆదేశం



**అక్షరవిజేత తెలంగాణ :** రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో అతిభారీ వర్షాపాతం నమోదైంది. రాగలరెండురోజులు అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో నీటిపారుదలశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, హెడ్‌క్వార్టర్స్‌ని విడిచి వెళ్లొద్దని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. నీటి పారుదలశాఖపై ఆయన సమీక్షించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను అధ్యయనం చేస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనుమతి లేకుండా ఇంజినీర్లు హెడ్ క్వార్టర్‌ని విడిచి వెళ్లొద్దన్నారు.

ప్రతి ఒక్కరూ విధిగా హెడ్ క్వార్టర్‌లోనే ఉండాలని చెప్పారు. రెడ్ ఎలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో ఎవరూ సెలవులు పెట్టొద్దని ఆదేశించారు. ఎప్పటికప్పుడు రిజర్వాయర్లు, చెరువులను మానిటరింగ్ చేస్తుండాలని మంత్రి సూచించారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు నీటి స్థాయిలను పర్యవేక్షించాలని.. మరీ ముఖ్యంగా ఓవర్ ఫ్లోని నిరోధించేందుకు ఏట్లు, స్పిల్ వేల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించాలని.. ఎప్పటికప్పుడు డ్యామ్‌లు, కట్టలు, కెనాల్‌లను తనిఖీలు చేయాలన్నారు. ప్రమాదం పొంచి ఉందన్న ప్రాంతంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతకు మించి రైల్వే ఎఫెక్టెడ్ చెరువులపై మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో నీటి పారుదలశాఖ ఇంజినీర్లు వేగంగా స్పందించాలని.. విపత్తులు సంభవిస్తే స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని ప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రి ఆదేశించారు.

# జూరాల జలాశయానికి కొనసాగుతున్న వరద..

### 45 గేట్లు ఎత్తివేత



**అక్షరవిజేత, జోగులాంబ గద్వాల :** రాష్ట్రంలో మళ్లీ వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. జూరాల జలాశయానికి కూడా వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు 45 గేట్ల ద్వారా 3.26 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2.20 లక్షల క్యూసెక్కులుగా ఉంది.

ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు నారాయణ పేట జిల్లా మక్తల్ మండలంలోని చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు వరద పోటెత్తింది. ప్రస్తుతం ప్రాజెక్టుకు 2400 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో 2 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో తిమ్మజిపేటలో 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, నాగర్‌కర్నూల్‌లో 8 సెం.మీ., అచ్చంపేటలో 7 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదయింది.

# భారీ వర్షాలు.. హైదరాబాద్‌లో 2న పాఠశాలలకు సెలవు..!



**అక్షరవిజేత తెలంగాణ :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండంతో తెలంగాణవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో వైపు రాగల రెండురోజు సైతం అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. వర్షాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో పాఠశాలలకు సెలవుల విషయంలో నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించారు.

ఈ మేరకు విద్యాశాఖకు హైదరాబాద్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వర్షాల నేపథ్యంలో అవసరమైన ఆస్తి, ప్రాణనష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, నీటిపారుదల, పోలీస్, విద్యుత్, ఆర్అండ్‌బీ, జీహెచ్ఎంసీ అధికారులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 040-23202813, 9063423979 నెంబరుతో పాటు హైదరాబాద్ ఆర్డీవో 7416818610, 9985117660, ఆర్డీవో సికింద్రాబాద్ 8019747481 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

# హరీష్ అన్న అనే పదాన్ని వెంటనే తొలగించాలి




**అక్షర విజేత సిద్దిపేట** ప్రొసీడింగ్ కాఫీ శిలాఫలకం ప్రకారమే విలేజ్ ఫంక్షన్ గోడ పై హరీష్ అన్న అనే పదాన్ని తొలగించాలి అని కాంగ్రెస్ పార్టీ డిమాండ్..ఇంకా అనవసరమైన చర్చలు చేయకుండా మేము మీ అధికారం యంత్రంగానికి సహకరిస్తాం .
హరీష్ అన్న అనే పదాన్ని వెంటనే తొలగించాలి.
రావురూకుల అని రాయాలి ఫంక్షన్ హాల్లో.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొంత మంది ప్రజా ప్రతినిధులకు హరీష్ పైన అభిమానం ఎక్కువ అయింది అలాగే వాళ్ళు వాపును చూస్కిని గా ఊహించుకొని వ్యవహరించారు. ఇది గత ప్రభుత్వం కదు..! మాది ప్రజా ప్రభుత్వం మార్పు రావాలి అధికారులు సహకరించాలి. మా పార్టీ యొక్క ఇంటెన్షన్ లేని యెడల మా సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ పూజల "హరికృష్ణ నీ కలిసి గత ప్రభుత్వంలో తప్పుడు ఆరోపణలు గురించి వివరణ ఇవ్వాల్సి ఉంటది. త్వరలో మండల జిల్లా అధికార యంత్రాంగం పై యాక్షన్ ఉండొచ్చు... ప్రభుత్వం లో బిఆర్ఎస్ రాజకీయ నాయకులకు అక్రమాలకు తావు లేకుండా చూడాలి అధికార బృందానికి మా యొక్క సూచన.బిఆర్ఎస్ ప్రభుత్వంలో లీడర్లు తప్పుగా వ్యవహరిస్తే వారిపై కొంత మంది పై నిఘా వుంచాలి... అధికారులు. మూడు రోజుల క్రితం విలేజ్ ఫంక్షన్ హాల్ పేరు మార్పుపై జిల్లా అధికారులను కలిసిన "కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి "బండి శివకుమార్ ఈ విషయం విని సమస్య పరిష్కరించిన మండల &జిల్లా అధికార యంత్రాంగనికి ప్రత్యేకంగా ధన్యవాదాలు.జై కాంగ్రెస్. జై పూజల

# సిద్దిపేటలో కుంటలు నాలలు చెరువుల స్థలాలు కాపాడాలి

**-సిద్దిపేటకు హైడ్ర రావాలి**

**-చెరువుల శిఖం భూములను బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేశారు.**

**-జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు చేపట్టాలి.**

**-అధికారులు చర్యలు తీసుకోకపోతే సీఎం రేవంత్ దృష్టికి తీసుకు వెళ్తాం.**

**-సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్.**

**అక్షర విజేత సిద్దిపేట** 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో సిద్దిపేటలోని చెరువులో కుంటలు నాళాలు బీఆర్ఎస్ నాయకుల కబంధాల హస్తాల్లోకి వెళ్లిందని టిఆర్ఎస్ నాయకులు కబ్జా చేసిన స్థలాలను సిద్దిపేట జిల్లా కలెక్టర్ మన చౌదరి వెంటనే తిరిగి స్వాధీనం చేసుకోవాలని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ హైదరాబాదులో చెరువులు ఉండలను కబ్జా చేసిన వారిపై హైడ్రా లాగే సిద్ధిపేటలో కూడా హైడ్ర రావాలని అన్నారు. సిద్దిపేట పట్టణంలో ఎన్నో చెరువుల్లో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే స్వయంగా నేను అడ్డుకున్నానని అన్నారు. అలాంటి చెరువులను బీఆర్ఎస్ నాయకులు మటూమయం చేశారని అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు మున్సిపల్ అధికారులు సిద్దిపేటలో ఉన్న చెరువు శిఖం భూములను గుర్తించే పనిలో ఉండాలని అన్నారు. పోలీసుల సహకారంతో అధికారులు చెరువు శిఖం భూములను కబ్జా చేసిన వారిపై కోరడ ఝులిపించాలని అన్నారు. సిద్దిపేటలో చెరువు కు సంబంధించిన భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకునేలా ఉమ్మడి మెదక్ జిల్లా మంత్రులు కొండ సురేఖ పొన్నం ప్రభాకర్ దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. అధికారులు చర్యలు చేపట్టకుంటే సీఎం రేవంత్ దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. రాబోయే



తరాల కోసం చెరువులు కుంటలను రక్షించే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. రాజకీయ నాయకులు కతీతంగా చెరువు భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం హర్షించదగినదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కేదారి మధు సిద్దిపేట యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ ఎన్ఎస్యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాడ్. సందీప్ యాదవ్ నజ్జు తదితరులు పాల్గొన్నారు.


# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించిన

# అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ మున్సిపల్ కమిషనర్ ప్రేరణ

**అక్షర విజేత సిద్దిపేట** అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ మున్సిపల్ కమిషనర్ ప్రేరణ తో కలిసి ఇందిరానగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వర్షాకాలం దృష్ట్యా వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వర్షాకాలం దృష్ట్యా ఇంటి ఆవరణలో నిల్వ నీరు ఉండకూడదని నిల్వ నీరు ఉండడం వలన దోమ వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వ్యాపిస్తాయని కావున నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు వీటి వలన వస్తాయి, ఏ రకమైన దోమ వలన వస్తాయి , ఆ దోమలు ఎలాంటి నీటిలో ఆవాసం ఉంటాయని విద్యార్థులను అడిగి వారికి వివరించారు. మీరు కూడా ఇంటికి వెళ్లిన అనంతరం మీ ఇంట్లో వాళ్లకి మరియు చుట్టుపక్క వాళ్లకు వ్యాధుల గురించి అవగాహన కల్పించాలన్నారు. భోజనం చేసే సమయంలో తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. రోబోటిక్ ల్యాబ్,కంప్యూటర్ ల్యాబ్,సైన్స్ ల్యాబ్ లను



పరిశీలించారు. అనంతరం నాసార్ పుర లోని అర్బన్ హెల్త్ సెంటర్ ని సందర్శించారు. కార్యక్రమంలో ఆలకుంట్ల మహేందర్ ,వనిత సానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.




# సిద్దిపేట రూరల్ మండల టీపీటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట రూరల్ మండల టీపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కే .తిరుపతి వ్యవహరించగా, మండల శాఖ అధ్యక్షుడిగా సీహెచ్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా డి. రాజు, ఉపాధ్యక్షుడిగా రాజసింహ, వసంత, కార్యదర్శులుగా సుకన్య, గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిలగా అజీజ్, రాజేందర్లు ఎన్నికయ్యారు

# జోరు వర్షంలో పింఛన్ల పంపిణీ



**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంలో అన్ని గ్రామంలో తెల్లవారు జామున నాలుగుగంటల నుంచి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయా శాఖ అధికారులు సచివాలయ సిబ్బంది కూటమి సభ్యులు ఓపక్క జోరు వర్షంలో కూడా పెన్షన్ పంపిణీని కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తున్న అధికారులు

# నియోజకవర్గంలో దంచి కొడుతున్న భారీ వర్షం

**-జనజీవనం అస్తవ్యస్తం**



**అక్షర విజేత, దేవర పల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం లో శనివారం తెల్లవారుజాము నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తంగా తయారయింది. అల్పపీడన ప్రభావంతో దంచి కొడుతున్న భారీ వర్షం.పొంగి పొర్లుతున్న డ్రెయిన్లు. ఈ భారీ వర్షంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఒకపక్క జ్వరాలతో బాధపడుతున్న ప్రజలు. ఈ భారీ వర్షంతో ఆందోళన చెందుతున్న ప్రజలు.

# ప్రయాణీకులకు తృటిలో తప్పిన ప్రమాదం




**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం
దేవరపల్లి మండలం యర్నగూడెం గండిచెరువు వద్ద ఉదయం ఏలూరు నుండి రాజమహేంద్రవరంవెళ్తున్న ఆర్టీసీ బస్సు ఫ్యాన్ బెల్ట్ అకస్మాత్తుగా తెగిపోవడంతో వెంటనే స్టీరింగ్ లాక్ అవడంవల్ల బస్ రోడ్ పై అక్కడికక్కడే నిలిచిపోయి ప్రమాదం తప్పింది

# హనుమాన్ చాలీసా పారాయణంలో

# విశేషంగా పాల్గొన్న భక్తులు



**అక్షర విజేత, దేవరపల్లి** దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి వారి ఆలయం వద్ద శనివారం హనుమాన్ చాలీసా 108 సార్లు పారాయణం ఉదయం వైభవో పేతంగా ప్రారంభమైంది
గ్రామానికి చెందిన బొల్లిన వెంకటరమణ రత్నావళి దంపతులు కార్యక్రమ నిర్వహణగావించారు గ్రామంలోని భక్తులు విశేషంగా వచ్చి పరాయణంలో పాల్గొన్నారు
ఈసందర్భంగా వెంకటరమణ రత్నావళి దంపతులు శ్రీ ఆనందసాయి పంచాయతన క్షేత్రం సాయిబాబా గుడి వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు
కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గద్దె మునేశ్వరరావు, గద్దె రాజేంద్రప్రసాద్, బొల్లిన వెంకటేశ్వరరావు, బళ్ల సూర్యచక్రం, పెన్మత్స సుబ్బరాజు, బొల్లిన విజయభాస్కర్, గద్దె శ్రీనివాసరావు, పత్తిపాటి హరినాథ్, పుట్టా వీరవెంకయ్య, విస్సంశెట్టి హరిప్రసాద్. ఆలయ అర్చకులు గోవర్ధన సారథి తదితరులు పాల్గొన్నారు



# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## -కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



అక్షర విజేత, కొవ్వూరు తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం.కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీను నెరవేర్చను ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ఇటు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ చూసుకుంటూ సుపరిపాలన అందిస్తున్న ఘనత ఎన్డీఏ కూటమికి దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో. అధికారులు, సచివాలయ ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు-శ్రీకృష్ణదేవరాయలు



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంచిర్యాల జిల్లా పర్యటన సందర్భంగా తాండూర్ మండలానికి చెందిన తెలంగాణ నిరుద్యోగ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకృష్ణదేవరాయలని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఉపముఖ్యమంత్రికి నిరుద్యోగుల సమస్యలను విన్నవించడానికి వెళ్లడానికి వీలు లేకుండా పోలీసులు అరెస్టు చేయడం దారుణమన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన నిరుద్యోగులు నష్టపోయారని అదే తీరుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు. ప్రశ్నించే గొంతుల్ని ఆపే ప్రయత్నం చేస్తే నిరుద్యోగుల పక్షాన, విద్యార్థుల పక్షాన ఉద్యమిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా నిరుద్యోగుల, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల తెలంగాణ నిరుద్యోగ ఫోరం ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమని హెచ్చరించారు.

# కొవ్వూరు మండలంలో పెన్షన్లు పంపిణీ లో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



అక్షర విజేత, కొవ్వూరు తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలంలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. శనివారం
కొవ్వూరు టౌన్ ఇందిరమ్మ కాలనీలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బయరాయ చౌదరి. కొవ్వూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ టీవీ రామారావు. మరియు తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు.

# హైడ్రా పొల్యూషన్ కంట్రోల్ డిపార్ట్మెంటును నెలకొల్పి ప్రకృతి వనరులు కలుషితం కాకుండా చూడాలి!!

## -విశ్వశ్రీ లాచాంబర్స్ సభ్యులు ప్రభుత్వానికివిజ్ఞప్తి.!!





అక్షర విజేత ,శివంపేట. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనసు నుండి ఉద్భవించినదే హైడ్రా డిపార్ట్మెంట్ అని హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు. ఈసందర్భంగా

జీవో ఎంఎస్ నెంబర్ 99, 2019లో విడుదల చేసిన జీవో ఆధారంగా హైదరాబాద్ చుట్టుప్రక్కల గల చెరువులు నాళాలు ప్రభుత్వ భూముల పరిరక్షణ ఈ జీవో యొక్క ఉద్దేశం. దీనికి అనుగుణంగా ఒక సీనియర్ పోలీస్ ఆఫీసర్ లో ఉన్న రంగనాథ్ ని హైడ్రా కమిషనర్ గా నియమించి సంపూర్ణ బాధితులు ఇచ్చి ప్రకృతి ప్రసాదించిన వనరులను కాపాడడానికి ముఖ్యమంత్రి భగవద్గీతను స్ఫూర్తిగా తీసుకుని ఎలాంటి వారైనా ఎంతటి వారైనా ప్రకృతి వనరులను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై చర్యలతో పాటు అలాంటి అక్రమ నిర్మాణాలు తొలగిస్తామని ప్రకటించిన విషయం మనకు అందరికి తెలుసు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఎంతో అనుభవం ఉన్న ఒక సీనియర్ పోలీస్ ఆఫీసర్ రాష్ట్రంలోని వివిధ పట్టణాల్లో జిల్లాల్లో డిఎస్పీగా ఎస్పీగా కమిషనర్ గా గ్రెహౌండ్స్ ఐజిగా ఇలా ఎన్నో పదవులు చేపట్టి ఎంతో అనుభవం ఉన్న ఒక ఐజీ ర్యాంక్ పోలీస్ అధికారి ఇలాంటి ప్రకృతి వనరుల ఆక్రమణ విషయంలో చట్టాల పైన మంచి అవగాహన ఉన్న ఆఫీసర్ రంగనాథ్ ఇలాంటి పోలీస్ ఆఫీసర్ ను అతికి క్లిష్టమైన సమస్యను ఎదుర్కొనడానికి నియమించడం ఎంతో హర్షిం చదగిన విషయం. ఈ జీవోఎంఎస్ నెంబర్ 99, 2019లో అప్పటి ప్రభుత్వం విడుదల చేసింది. ఆనాటి నుండి నేటి వరకు అన్యాక్రాంతమైన ఆక్రమణకు గురైన ప్రభుత్వ ఆస్తులు అనగా ప్రకృతి ప్రసాదించిన వనరులు ప్రజల ఆస్తులను పరిరక్షించడం ఈ జీవో యొక్క ఉద్దేశం. ఈ జీవో కన్నా ముందు జరిగిన ఆక్రమణలు హైడ్రా పరిధిలోనికి రావు. ఈ హైడ్రా పరిధిని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం అంతటికి విస్త రింపజేయాలి జీవో ఎంఎస్ 99, 2019లో సవరణలు చేసి రాష్ట్రంలోని వివిధ గ్రామాల్లో ప్రకృతి వనరులు, చెరువులు కాలువలు, రోడ్లు, ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఆక్రమణలను అన్నిటినీ తొలగించాలి, గత కొన్ని ఏళ్లుగా గ్రామాల్లో చెరువు చుట్టూ గల ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ పరిధిలో ఆక్రమణల వల్ల చెరువులోనికి వచ్చే నీటి వనరులు అడ్డుకొనబడి చెరువులు కుదించుకు పోయాయి. ప్రకృతి వనరులు పంచభూతాల్లో ఒక భాగం. పంచభూతాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ హైడ్రా పరిధిని రాష్ట్రమంతటికి విస్తరించేలా జీవో విడుదల చేయాలి. హైకోర్టులు సుప్రీంకోర్టులు ఎన్నో తీర్పుల లో చట్ట వ్యతిరేక ఆక్రమణలు అనుమతించడానికి వీల్లేదు అని కరాకండిగా చెప్పాయి. ఈ మధ్యన జస్టిస్ కె లక్ష్మణ్ ఒక కేసులో తీర్పు చెబుతూ పాటించాల్సిన ప్రాథమిక సూత్రాలను తెలియజేశారు చట్ట వ్యతిరేక ఆక్రమణలను చట్టరీత్యా తొలగించే అధికారం ప్రభుత్వానికి ఉంది అని తీర్పు ఇచ్చారు. మీకందరికీ తెలుసు కొన్ని సంవత్సరాల క్రితం ప్రసాద్ చార్టబుల్ ట్రస్ట్ ద్వారా మన శివంపేట మండల పరిధిలోని చెరువులు ఆక్రమణకు గురి అవుతున్న విషయాన్ని నేను అధికారుల దృష్టికి రాతపూర్వకంగా సమర్పించడం జరిగింది. కానీ ఎలాంటి చర్యలు చేపట్టలేదు. భవిష్యత్తులో మనము ప్రకృతి మాతను, భూమాతను విస్మరిస్తే భవిష్యత్తులో మన తర్వాతి తరం వారు ప్రకృతి విపత్తును ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనికి ఈ మధ్యన కేరళలో సంభవించిన ప్రకృతి విలయం ఒక ఉదాహరణ మనం ప్రకృతి వనరులను కలుషితం చేస్తున్నాం మనుషులు పశువులు కలుషిత మైన నీరుతో కలుషితమైన గాలితో ఎన్నో వ్యాధులను ఎదుర్కొంటున్న మనం పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా ప్రతి ఒక్కరు పంచభూతాలను భూమాత, నీరు, గాలి అగ్ని, ఆకాశము, వృక్షాలు, గోమాత, మొదలైన వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి విన్నవిస్తూ ఈ హైడ్రా పరిధిని రాష్ట్రమంతటికి విస్తరింప చేయాలని మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పరిధిలో కూడా హైడ్రా పొల్యూషన్ కంట్రోల్ డిపార్ట్మెంటును నెలకొల్పి ప్రకృతి వనరులు కలుషితం కాకుండా చూడాలని మా విశ్వ శ్రీ లాచాంబర్స్ సభ్యులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికివిజ్ఞప్తి చేశారు.

# కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం




అక్షర విజేత సిద్దిపేట రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదాలు జరిగిన ప్రదేశంలో వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి తగు చర్యలు తీసుకోవాలి. ప్రతిరోజు సాయంత్రం ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వాహనాల తనిఖీ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారించాలి. గణేష్, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా పీస్ కమిటీ మీటింగులు ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక మండపాల ఆర్గనైజర్లతో కూడా సంబంధిత ఎస్ఐలు సమావేశాలు నిర్వహించాలి. గణేష్ మండపాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలి. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదాలు జరిగిన ప్రదేశంలో వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి తగు చర్యలు తీసుకోవాలి, ప్రతిరోజు సాయంత్రం ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వాహనాల తనిఖీ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారించాలి, బ్లాక్ స్పోర్ట్స్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా సైనింగ్ బోర్డ్స్, స్టెడ్ లైట్స్ ఏర్పాటు చేయాలి. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్లతో తరచుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. రాత్రి సమయాల్లో రోడ్డుపై వాహనాలు నిలపకుండా చూడాలి.

వినాయక చవితి/గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా పీస్ కమిటీ మీటింగులు ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక మండపాల ఆర్గనైజర్లతో కూడా సంబంధిత ఎస్ఐలు సమావేశాలు నిర్వహించాలి. గణేష్ మండపాలు మరియు నిమజ్జన కార్యక్రమంలో సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి సమన్వయంగా విధులు నిర్వహించాలి. వినాయక నిమజ్జనం చేసే చెరువు/కుంటలను సంబంధిత అధికారులతో కలిసి సందర్శించాలని సూచించారు.

పెండింగ్ కేసులను వెంటనే డిస్పోజల్ చేయాలని సూచించారు. ఒక వ్యక్తిపై షీట్ ఓపెన్ చేసేముందు అతని పూర్తి వివరాలు బయోడేటా బంధువుల వివరాలు ఇంట్రాగేషన్ రిపోర్ట్ తీసుకొని షీట్ ఓపెన్ చేయాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ వన్, పార్ట్ టూ, రిమాండ్ డైరీ, చార్జిషీట్ సీసీ నెంబర్ డాటా ను ఏరోజు కారోజు ఎంట్రీ చేయాలి. పోలీస్ ఉన్నతాధికారులు కూడా ఈ డాటానే పరిశీలిస్తారు. దీని ప్రకారమే రివ్యూలు నిర్వహించడం జరుగుతుంది. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సస్పెక్ట్ రౌడి కేడి డిసి సీట్లను ప్రతి నెల రివ్యూ చేయాలని సంబంధిత ఏసీపీలకు సూచించారు.

పోలీస్ స్టేషన్లో కేసులలో ఉన్న క్రైమ్ వెహికల్ కోర్టులో కేసు డిస్పోజల్ కాగానే వెంటనే సంబంధిత యజమానికి అందజేయాలని సూచించారు. వాహనాలు అప్పగించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. గంజాయి కేసులలో ఉన్న నిందితులపై సస్పెక్ట్ సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ ఏసిపి సతీష్, సీఐలు చేర్యాల సిఐ శ్రీను, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, ఎస్ఐలు మహేష్, విజయ్ భాస్కర్, నిరేష్, రాజు, షేక్ మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చిర్రకుంట గ్రామంలో సభ్యత నమోదు.



అక్షర విజేత మందమర్రి మందమర్రి మండల్ చిర్రకుంట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది మందమర్రి మండలం 10 గ్రామపంచాయతీలో చెందిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం గురించి వివరించడం జరిగింది భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సెప్టెంబర్ 2న ప్రారంభించడం జరుగుతుంది అలాగే రాష్ట్రవ్యాప్తంగా కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న సభ్యత్వ నమోదు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకర రాజేందర్ ఆర్మూల పోశం,దీక్షితులు, రమేష్, దేవరని సంజీవరావు, జనార్ధన్ అన్ని గ్రామ పంచాయతీల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న ఇబ్రహీంపట్నం రోడ్డు





అక్షర విజేత/ మరికల్/ధన్వాడ నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని ఇబ్రహీంపట్నం వెళ్లే రహదారి రైల్వే బ్రిడ్జి కింద రోడ్డు చెరువును తలపిస్తూ నీరు ఆగిపోయింది. వర్షాలు కురిసిన ప్రతిసారి ఈ రోడ్డు పరిస్థితి ఇలాగే ఉన్న అధికారులు మాత్రం స్పందించడం లేదు వాహనదారులకు కాళీ నడిపిన వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందిగా ఉందని ప్రజలు వాపోతున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వర్షపు నీరు రోడ్డుపై నిలవకుండా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఎరువుల గోదాం నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్- ఆది శ్రీనివాస్

అక్షర విజేత వేములవాడ వేములవాడ మండలం అర్బన్,రూరల్ మండలంలోని మారుపాక, మల్లారం, నూకలమర్రి గ్రామంల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వేములవాడ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన ఎరువుల గోదాం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ నిర్వహించారు.



# ధనావత్ కున్యా కు మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!

**-మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!**

అక్షర విజేత, శివంపేట. శివ్వంపేట మండల కేంద్రంలోనిబిక్య తాండకు చెందిన ధనవత్ కూన్య నాయక్ కిడ్నీ వ్యాధి సమస్యతో బాధపడుతున్న విషయాన్ని, తాండవాసులు ద్వారా తెలుసుకొని, అతనికి పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా,అతనికి చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం నగదు, 8000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయించారు. ఈ కార్యక్రమంలో, గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ నాయక్,సురేష్ నాయక్,లాలూ నాయక్, కిషన్ నాయక్,బాల్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేసే బాధ్యత మాది

**-రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు**

**-ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్...**

**-ఎరువుల గోదాం నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్**



అక్షర విజేత వేములవాడ వేములవాడ అర్బన్,రూరల్ మండలంలోని మారుపాక, మల్లారం, నూకలమర్రి గ్రామంల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి వేములవాడ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన ఎరువుల గోదాం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ నిర్వహించారు.. ఆది శ్రీనివాస్ కామెంట్స్.. రైతుల ప్రయోజనాల కోసం,అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది... దేశానికి, ప్రపంచానికి అన్నాన్ని అందించే రైతన్నకు అండగా నిలవలసిన బాధ్యత ప్రభుత్వాలకు ఉంది.. రైతుల ద్వారా ఎన్నికైన ఫ్యాక్స్ సంఘాలు, సింగిల్ విండోలు రైతులకు సేవలను అందిస్తున్నాయి.. గోదాంలో నిర్మాణాల వలన రైతులకు ఎరువులు అందుబాటులో ఉండడంతో పాటు, విత్తనాల నిల్వ చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయి.. జిల్లా కలెక్టర్ తో జరిగిన మొదటి సమావేశంలో ప్రతి గ్రామానికి ఎరువుల గోదాం నిర్మాణం చేయాలని ఆరోజు సమావేశంలో చెప్పడం జరిగింది.. ప్రతి గ్రామంలో రైతులకు గోదాం నిర్మాణం చేసి అందుబాటులో ఉంచడం వలన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం కొనుగోలు చేసి ఆయా గ్రామాల్లో గోదాంలో నిలువ చేసే అవకాశం ఉంటుంది.. ప్రతి గ్రామంలో గోదాముల నిర్మాణానికి ప్రభుత్వ పక్షాన ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుంది.. రైతులకు మేలైన వంగడాలు ఇవ్వాలని, భూసార పరీక్ష నిర్వహించి దానికి అనుగుణంగా కొత్త కొత్త వంగడాలు అందించాలని గతంలో అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.. రైతులను రాజుగా చేయడం సంకల్పంగా పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు పోతుంది.. గతంలో ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్, ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేశాం.. గత ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి పావలా పావలా రుణమాఫి చేశారు.. దేశ చరిత్రలోనే ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రైతులందరికీ ఏక కాలంలో రుణమాఫీ చేసాం.. మీ ఆశీస్సులతో అధికారంలోకి వచ్చాక రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 31 వేల కోట్లు రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదింప చేసుకొని జూలై 15 న రుణమాఫీ జీవో తీసుకువచ్చాం.. జూలై 18వ తేదీన 0 నుంచి 1 లక్ష వరకు ఉన్న రైతులకు, జులై 30న లక్ష యాభై వేల వరకు, ఆగస్టు 15న 2 లక్షల వరకు మీ ప్రభుత్వం మీరు ఎన్నుకున్న ఉన్న ప్రభుత్వం రుణమాఫీ చేసింది. కేవలం 27 రోజుల్లోనే దాదాపు 22.37 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ.18 వేల కోట్ల రుణమాఫీ నిధులు జమ చేయటం తెలంగాణ చరిత్రలో ఇదే మొదటిసారి... సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ అర్హులైన రైతులకు మా ప్రభుత్వ అండగా ఉంటుంది.. ఇందులో ఆధార్ కార్డు తప్పుల వలన, బ్యాంకర్లు వివరాలు తప్పుగా పంపడం వలన, రేషన్ కార్డ్ లేకుండా కుటుంబంలో సాంకేతిక లోపం వలన, బ్యాంకర్లు గతంలో తండ్రి పేరు పై ఉంటే తదుపరి తండ్రి విదేశాల్లోకి వెళితే వారి కొడుకు పేరు పైన రుణాలు రీ షెడ్యూల్ చేయడం వలన సాంకేతికంగా ఇబ్బందులు ఏర్పడ్డాయి.. వాటి కోసం ప్రభుత్వం గ్రీవెన్స్ ఏర్పాటు చేసి రుణమాఫీ కానీ వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తుంది.. గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు రైతుల ఇండ్ల వద్దకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు.. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు..అర్హులైన ప్రతి ఒక్క రైతు రుణమాఫీ చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది.. మీరు ఎన్నుకున్న సేవకుడిగా మీకు మాటిస్తున్న అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తాం..మేం ప్రజల నుంచి వచ్చాం ప్రజాపాలన అందిస్తున్నాం.ప్రజల పక్షాన ఏ సమస్య ఉన్న పరిష్కారానికి రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధంగా ఉంది.

# పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, రాజగోపాల్పేట్ పోలీసుల దాడి



అక్షర విజేత, నంగునూర్ రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామ శివారులో నిన్న రాత్రి కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, రాజగోపాలపేట పోలీసులు కలిసి వెళ్లి రైడ్ చేయగా నలుగురు వ్యక్తులు కలసి పేకాట ఆడుతుండగా 1 వ్యక్తి పారిపోయినాడు, 3 వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4,200/- వేల రూపాయలు, 2 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు రాజగోపాలపేట పోలీసులు కేసు నమోదుచేసిపరిశోధనప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు మనుపటి అశోక్ తండ్రి యాదయ్య యాదయ్య,కొల్లిపక బాబు తండ్రి నర్సయ్య,గుండెల్లి రాజు తండ్రి కనకయ్య,అందరినివాసంవెంకటా పూర్పారిపోయిన వ్యక్తి వివరాలు మనుపటి కిషన్ తండ్రి యాదగిరి, నివాసంవెంకటాపూర్. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్,మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు

# కమిషనర్ కార్యాలయంలో నరెడ్ల ఇంద్రసేనారెడ్డి ఘనంగా పదవి విరమణ



అక్షర విజేత సిద్దిపేట పోలీస్ డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్ నుండి ఎస్ఐ వరకు 41 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేసిన నరెడ్ల ఇంద్రసేనారెడ్డి.సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సిసిఎస్ సిద్దిపేట ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ శనివారం రోజు పదవీ విరమణ పొందిన ఎస్ఐ నరెడ్ల ఇంద్రసేనారెడ్డి,ని అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా 41 సంవత్సరాల సర్వస్ పూర్తి చేసుకుని కానిస్టేబుల్ నుండి ఎస్ఐ వరకు పదవోన్నతి పొంది ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని, ఈ సమావేశంలో పదవీవిరమణ చేసిన ఇంద్రసేనారెడ్డి ఎస్ఐ విధి నిర్వహణలో ఎదురైయిన అనుభవాను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎసిపి సతీష్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీసు ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులన్న, ప్రభుత్వ హాస్టల్స్ లన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు?

**–హైడ్రా పేరుతో కొత్త డ్రామాలాడుతున్న కాంగ్రెస్**

**– బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు,బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్ భూమోల్ల కృష్ణయ్య**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, విధ్యర్తులన్న, ప్రభుత్వ హాస్టల్స్ అన్న, కాంగ్రెస్ ప్రభుత్వనికి, ముఖ్యమంత్రికి ఎందుకింత చిన్నచూపు? అని,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్ భూమోల్ల కృష్ణయ్య ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ, సంక్షేమ , గురుకుల, కస్తూర్బా,విద్యార్థుల పరిస్థితితులు దారుణంగా తయారయ్యాయని, కనీస వసతులు కల్పించడంలో, వారికి సన్న బియ్యం అందించడంలో, దుప్పట్లు, డ్రస్సులు, బూట్లు, కాస్మోస్టిక్ చార్జీలు, నాణ్యమైన కూరగాయలతో, గుడ్లు, మెనూ ప్రకారం చికెన్, మటన్ లతో కూడిన భోజనం, శుభ్రమైన మరుగుదొడ్లు, శుద్ధి చేసిన త్రాగునీరు, అందించడంలో ఘోరంగా విఫలం చెందారని విమర్శించారు.దేశానికి భావి భారత పౌరులను అందించే పాఠశాలల్లో, హాస్టల్లో, ఇలాంటి పరిస్థితులు రావడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఎనిమిది నెలల్లోనే హాస్టలల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం, బాలికలపై అత్యాచారాలు జరగడం, విద్యార్థులను ఎలుకలు కొరకడం, పాములు కరవడం, హాస్టల్లో విద్యార్థులకు అన్నంలో, కూరలల్లో ,పురుగులు రావడం, ఫుడ్ పాయిజన్ కావడం, కండ్ల పస్కలు కావడం ,డయేరియా, వాంతులు, విరోచనాలు, కావడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎస్సీ ఎస్టీ, బిసి ,మైనార్టీ, విద్యార్థుల పట్ల ఏమాత్రం ప్రేమ లేదని విమర్శించారు. హాస్టలల్లో ఉండే బాల, బాలికలు, రోడ్లపై వచ్చి ,గంటల తరబడి రాస్తారోకోలు ,ధర్నాలు ,చేస్తున్న ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చలనం లేదని విమర్శించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ, వర్గాల. విద్యార్థులకు, ఒక్కొక్కరికి, లక్ష నాలుగు వేల రూపాయల చొప్పున కేటాయించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి, రైతుల దృష్టిని, నిరుద్యోగుల దృష్టిని, కార్మికుల దృష్టిని, మహిళల దృష్టిని, విద్యార్థుల దృష్టిని, మళ్లించడానికే హైడ్రా పేరుతో కొత్త డ్రామాలాడుతున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రజా పాలన చేయకుండా ప్రజా వ్యతిరేక పాలనను చేపడుతున్నాడని దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైందని త్వరలోనే రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ , ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలోని ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ, హాస్టల్లలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, డిమాండ్ చేశారు. లేనిచో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ ,ఎస్టీ ,బిసి ,మైనార్టీ, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, పెద్ద ఎత్తున ఆందోళన ,పోరాటాలు , చేపడుతామని హెచ్చరించారు.

# వినాయక నిమజ్జనం తదితర అంశాల గురించి అధికారులతో సమీక్షా సమావేశం



అక్షర విజేత సిద్దిపేట సిద్దిపేట ఏసిపి మధు, ఆర్డిఓ సదానందం ఇరువురు అధికారులు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా మరియు వినాయక నిమజ్జనం మిలాద్ ఉన్ నబీ పండుగలు ఉన్నందున వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది అందరూ కలసి సమన్వయంతో పనిచేసి ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకునే విధంగా తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు మండపాల వద్ద మరియు నిమజ్జనం జరిగే రోడ్లలో డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని తెలిపారు.

మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ వారు నిమజ్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఫైర్ డిపార్ట్మెంట్ వారు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలీస్ డిపార్ట్మెంట్ తరపున వినాయక మండపాల వద్ద తగిన బంధబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం జరిగే రూట్ మ్యాప్ ను ముందే తయారు చేసుకోవాలని అధికారులకు సూచించారు. సిద్దిపేట పట్టణంలో ఏకత్వంలో భిన్నత్వం లాగా అందరూ కలిసి పండుగలు జరుపుకొని జిల్లాకు ఆదర్శంగా నిలవాలని ప్రజలను ప్రజాప్రతినిధులను మండప నిర్వాహకులకు సూచించారు.

మండపాల నిర్వహకులకు సూచనలు మండపాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పకుండా ఆన్లైన్లో అప్లై చేసుకుని పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు రాబోవు రోజులలో వర్షాలు భారీగా ఉన్నందున మండపాలు ఏర్పాటు చేసుకునేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మండపాల వద్ద ఒక వాలంటరీ ఉండేటట్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.అన్ని డిపార్ట్మెంట్ల అధికారుల పేర్లు సెల్ నెంబర్లతో ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.మండపాల వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జనం జరిగేటట్లు మండప నిర్వహకులు ఆర్గనైజర్లు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సమీక్ష సమావేశంలో ఏఈ ఇరిగేషన్ శ్రీధర్, సిద్దిపేట మున్సిపాలిటీ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఫైర్ ఆఫీసర్ పరమేశ్వర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏఈలు, కొము రయ్య, మహేందర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, రూరల్ సీఐ శ్రీను, మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**ప్రభుత్వ ఉద్యోగంలో బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు జీవితంలో ఎంతో సంతృప్తిని ఇస్తుంది**




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి ప్రభుత్వ ఉద్యోగంలో బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు జీవితంలో ఎంతో సంతృప్తిని కలుగజేస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో అదేవిధంగా కాన్ఫరెన్స్ హాలులో ఉద్యోగ పదవీ విరమణ పొందిన జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం పబ్లిసిటీ అసిస్టెంట్ కే. జ్ఞానేశ్వర్ కు జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. పదవీ విరమణ సందర్భంగా కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు అధికారుల మన్ననలు పొందడమే కాకుండా వ్యక్తిగత సంతృప్తిని కలగజేస్తుందని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అయినప్పటికీ ఎన్నో సంవత్సరాలుగా సహ ఉద్యోగులతో పనిచేసే క్రమంలో బాధను కలిగించడం సహజమని ఆయన అన్నారు. 30 సంవత్సరాలుగా పబ్లిసిటీ అసిస్టెంట్ గా బాధ్యతలు నిర్వహించిన జ్ఞానేశ్వర్ ను తమ అభీష్టం మేరకు ఫోటోగ్రఫీలో తమ నైపుణ్యాన్ని చాటుకోవాలని అదేవిధంగా తన జీవితంలో కుటుంబంతో సుఖ సంతోషాలతో గడపాలని కలెక్టర్ అభిలషించారు. ముందుగా పదవి విరమణ పొందిన మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్ ను జిల్లా కలెక్టర్ తన చాంబర్లో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులు, సిబ్బంది, పాత్రికేయులు పదవీ విరమణ పొందిన ఉద్యోగులతో ఉన్న అనుభూతిని పంచుకున్నారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ను అధికారులు, పాత్రికేయులు, సహచరులు ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు.

పదవి విరమణ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక కళాకారుల గేయాలు ఆహుతులను ఏంతగానో ఆకర్షించాయి.పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ,డివైఎస్ఓ హనుమంతరావు, డిఎస్సీడిఓ మల్లేశం, మెప్మా పిడి రవికుమార్, మాజీ డిపిఆర్ఓ నర్సింలు, సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు .

# కొడకంచి అంజ గౌడ్ జ్ఞాపకార్థం!

**కొడకంచి బ్రదర్స్ ఆధ్వర్యంలో మహా అన్నదానం!!**






అక్షర విజేత, శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్కుల గ్రామ శివారులో అభయఅరణ్యంలో స్వయంభుగా వెలసిన శ్రీ సహకార ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రావణ చివరి శనివారం కావడంతో సహకార దేవాలయ పరిసర ప్రాంతాలు అంతా కూడా భక్తులతో కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు శివంపేట వాస్తవ్యులు క్రీస్తు శేషులు కొడకంచి సత్యా గౌడ్, జ్ఞాపకార్థం వారి కుమారులు కోడండ్లు కొడకంచి కృష్ణవేణి శ్రీనివాస్ గౌడ్, కొడకంచి మాధవి రవీందర్ గౌడ్, కొడకంచి లత శ్రీ నర్సింలు గౌడ్ అన్నదాన కార్యక్రమం భక్తులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొడకంచి అశోక్ గౌడ్, కొడకంచి సుదర్శన్ గౌడ్, గణేష్ గౌడ్, సందీప్ గౌడ్, తదితరులు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**–పాడుబడ్డ ఇండ్లలో ప్రజలు ఉండకుండా జాగ్రత్త వహించాలి**

**–పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**–ఎక్కడైనా పంట నష్టం జరిగితే వెంటనే నివేదిక సిద్ధం చేసి రిపోర్ట్ అందజేయాలి**

**–జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రజలందరు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటన తెలిపారు.శనివారం జిల్లా లో తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు , మున్సిపల్ కమిషనర్లు అందరు అప్రమత్తం గా ఉండాలని,ఎడతెరపి లేని వర్షాలు, గ్రామాలు, జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నాయని, రానున్న రెండు మూడు రోజులు సైతం వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించినందున ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో పాతబడిన మిద్దెలు ఉండి శిధిలావస్థకు చేరుకొని ఉంటే అలాంటి వాటిని గుర్తించి వెంటనే అందులో నుంచి కుటుంబాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, మురుగు కాలువలు అన్ని శుభ్రం చేయించాలని ఎక్కడ కాలువలు నిండిపోయి ఓవర్ఫ్లో కాకుండా చూసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, ఈగలు, దోమలు వ్యాప్తి చెంది అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా పంట నష్టం జరిగితే వెంటనే నివేదిక సిద్ధం చేసి పంపించెందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్దంగా ఉండాలని తెలిపారు.విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని, పాతబడి కుంగిపోయిన విద్యుత్ స్తంభాలు ఉంటే వెంటనే మార్చాలని, వైర్లు కిందికి వేలాడకుండ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఎక్కడైనా ఏవైనా సమస్య ఉత్పన్నం అయితే వెంటనే సంబంధిత అధికారికి సమాచారం ఇవ్వాలని. కలెక్టరెట్ కార్యాలయం 8416242136 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచార మివ్వాలని సూచించారు.జిల్లా ఎస్పీ తో కలిసి జిల్లా కలెక్టర్ టే లి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు.రానున్న మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని, భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని, ముందస్తు గా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# మురుగుకాలువలలో పూడిక తీయించిన కౌన్సిలర్ ఉమాదేవి



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీ, 33వ వార్డ్ లో మురుగు కాలువలు పూడికతో నిండి దుర్వాసన వెలువడుతుండడంతో వార్డ్ కౌన్సిలర్ పోలు ఉమాదేవి-శ్రీనివాస్ ల దృష్టికి తీసుకురావడంతో మున్సిపల్ చైర్మన్, కమిషనర్ ద్రుష్టికి తీసుకెళ్లి సిబ్బందిని పురమాయించి బస్తీలోని రాంనగర్ బ్రిడ్జి అదేవిధంగా మిగతా మురుగు కాలువలలో జేసీబీ సహాయంతో పూడిక తీయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉమాదేవి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వ్యక్తిగత శుభ్రతతో పాటు, చుట్టూ పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలందరికీ విన్నపం.



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి 3 రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపిన సందర్భంగా పేట జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్న పిల్లలు, రైతులు,వయో వృద్దులు జాగ్రత్తలు పాటించాలని. కరెంట్ స్తంభాలను,తెగి పడిన కరెంటు వైర్లను తాకకూడదని,అలాగే అత్యవసరం అయితేనే ప్రయాణాలు చేయాలని వారు ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు, సూచనలు పాటించడం ద్వారా ప్రమాదకర సమస్యలు తలెత్తకుండా ఉండగలమని వారు సూచించారు. అదేవిధంగా జిల్లా అధికారులతో కూడా మాట్లాడి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించడం జరిగింది.కావునా నియోజకవర్గ ప్రజలందరు రాబోయే మూడు రోజులు తగు జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

# నీటమునిగిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే డా. చిట్టెం.పర్ణికరెడ్డి.

**-వర్షాలనేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు.**



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో శనివారం నారాయణపేట నియోజకవర్గంలో నారాయణపేట,కోయిల కొండ మండలాల్లోఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణికరెడ్డి పర్యటించారు.ఈ సందర్బంగా పంట పొలాలను ఎమ్మెల్యే పరిశీలించారు.నారాయణపేట మండల పరిధిలోని అమ్మిరెడ్డి పల్లి గ్రామ శివారులోని యతన్ కుంటకు గండిపడటంతో పాటు కాల్వ పూడిక పోవడంతో పంటపొలాల్లోకి నీరు చేరిన విషయం తెలుసుకొని అక్కడే ఉన్న రైతులతో ఎమ్మెల్యే మాట్లాడి వివరాలు తెలుసుకొన్నారు.రైతుల పంటపొలాలను పరిశీలించారు.యుద్ధప్రతిపదికన కుంటకు పడిన గండిని పూడ్చివేయాలని అదేవిధంగా పూర్తి స్థాయిలో శాశ్వత మారమ్మత్తు పనులు చేపట్టాలని అక్కడే ఫోన్ ద్వారా నీటిపారుదల శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.అదేవిధంగా కోటకొండ,నెమ్ముల పల్లి,గ్రామాల చెరువులులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. పాడుబడిన ఇండ్ల మధ్యన మరియు మట్టిమిద్దెలు ఉన్న ఇంట్లో నివసిస్తున్న వారికి గుర్తించి వెంటనే ఖాళీ చేయించాలని,ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ప్రమాద బారిన పడకుండా,వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ అవసరమైన వారికి సహాయక చర్యలు అందించడానికి అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్, రెవిన్యూ,నీటిపారుదల,పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఫోన్ లో ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు శివారెడ్డి,రాజిరెడ్డి,వెంకు గౌడ్,అఖిలేశ్వర్ రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# 2 లక్షల రుణమాఫీ రైతులందరికీ చేయాలి

**– అకాల వర్షం బాధిత రైతులను ఆదుకోవాలి...**

**– సిపిఐ, రైతు సంఘాల విజ్ఞప్తి..**




**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రైతుల 2 లక్షల రుణ మాఫీని ప్రతీ రైతుకు అందించాలని, బ్యాంకర్లు కొర్రీలతో రైతులను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలను నివారించాలని, రేషన్ కార్డు, పాసు బుక్కు, అకౌంట్ హెూల్డ్ తదితర టెక్నికల్ కారణాలతో రైతుకు రుణ మాఫీని నిరాకరించడం సరైంది కాదని భారత కమ్యూనిస్టు పార్టీ – సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు పి రాము లు అన్నారు.

శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... గత కేసిఆర్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో అప్పుల పాలై ఆగమైన రైతులకు రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం రైతుల 2 లక్షల రుణమాఫీ నిర్ణయం ఎంతో కొంత ఊతం ఇస్తుందని ఈ మంచి నిర్ణయాన్ని ప్రతి రైతు ఖాతాకు 2 లక్షల రుణం మాఫీ సొమ్ము చేరేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతుల పంట పొలాలు తీవ్రంగా నష్టపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ దళిత హక్కుల పోరాట సమితి – డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు దేవదాస్ రాము తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు సీజనల్ వ్యాధులపై అప్రవత్తంగా ఉండాలి



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం లో ఉన్న టిజీ డబ్ల్యూ ఆర్ ఎస్ జే ఆర్ కాలేజీ గర్ల్స్ ను మరిపెడ మండలం రాపిడ్ రెస్పాన్స్ టీం స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణ మూర్తి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి, ఎంపీడీఓ విజయ, మున్సిపల్ కమీషనర్ వెంకట స్వామి, ఎంపీవో, వార్డ్ ఆఫీసర్స్ అందరు కలిసి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. రాపిడ్ రెస్పాన్స్ టీం హాస్టల్ పరిసరాలు, బాత్రూం, కిచెన్,డైన్నింగ్ హాల్, వాటర్ ప్లాంట్,స్టోర్ రూమ్ పరిశీలించారు. స్టూడెంట్స్ కి ఆరోగ్య సమస్య లు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై పిల్లలకు అవగాహన కలిపించడం జరిగింది. జ్వరాలు ఏమైనా ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సంప్రదించాలని డాక్టర్ రవి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అబ్బాయిపాలెం, వీరారం, బావోజీగూడెం,దేశ్య తండా, సెయింట్ ఆగస్టిన్ స్కూల్, గవర్నమెంట్ బీసీ హాస్టల్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరం లో 270 మంది కి పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి, డాక్టర్ సౌజన్య,సూపెర్వైసోర్ ఆచార్యులు తరిణి, సరళ, శ్రీదేవి, చంద్రకళ, విజయ, శ్రీలత, స్వప్న, కీర్తి, అశ్విని,ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# అధిక వర్షాలపై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ కార్యక్రమం



**అక్షర విజేత సిద్దిపేట** అధిక వర్షాల వలన జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి అధికారులను ఆదేశించారు.అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్ పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంటిన్యూగా వర్షాలు కురుస్తున్నాయని మరియు వాతావరణశాఖ జిల్లాలో రెడ్, ఎల్లో మరియు ఆరంజ్ కలర్ అలర్ట్ ప్రకటించినందున జిల్లాలో భారీ నుండి అతిభారీ కురిసే అవకాశం ఉన్నందున ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాజ్ వేలు, లోలెవెల్ వంతెనలు, కల్వర్టులు అధిక వరదలకు పొంగిపొర్లుతాయి మరియు తెగిపోయే ప్రమాదం ఉన్న వాటిని గుర్తించి పోలీస్ శాఖ సహకారంతో బ్యారికెడ్లను ఏర్పాటు చేసి ప్రజలు రాకపోకలు సాగించకుండా చూడాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ మరియు నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు.


జిల్లాలో 2200 చెరువులు కుంటలు ఉన్నాయని వాటిలో ఇప్పటికే 600 చెరువులు పూర్తిగా నిండాయని రాత్రి మొత్తం ఎడతెరిపి లేకుండా వర్షం కురిస్తే చెరువులు, కుంటలు తెగిపోయే అవకాశం ఉన్నందున రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ శాఖల సహకారంతో ముందస్తుగా ప్రమాదకరమైన చెరువులు, కుంటలను గుర్తించి ఒకవేళ వాటిని గండి కొట్టవలసి వస్తే వాటి కింద ఉండే గ్రామాలను అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా స్థాయిలో కలెక్టర్ కార్యాలయంలో 08457230000 టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూం ను ఏర్పాటు చేయడం జరిగిందని డివిజన్, మండల స్థాయిలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అన్నారు.

మునిగిపోయే అవకాశం ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను సమీపంలోని సురక్షితమైన ప్రభుత్వ భవనాల్లో తాత్కాలికంగా షెల్టర్ కల్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా అన్ని గ్రామాలు మరియు మున్సిపాలిటీలలో గల వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని, వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని , త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని, ఫాగింగ్, యాంటీ లార్వా కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి స్థానికంగా ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని, మారుమూల ప్రాంతాలలో వారం, పది రోజులలో డెలివరీకి సిద్ధంగా ఉన్న గర్భిణీలను ముందస్తుగా గుర్తించి ఆస్పత్రులలో చేర్పించాలని అన్నారు.

అధిక వర్షాలు వరదల దృశ్య మత్స్యకారులు చేపల వేటకు వెళ్లారాదని, యువకులు, చిన్నారులు చేపలు పట్టడానికి, ఈత కొట్టడానికి నీటి వనరుల వద్దకు వెళ్లకుండా చూడాలని, తడిచిన కరెంటు స్తంబాలు, ట్రాన్స్ఫార్మర్ల వద్దకు ప్రజలు వెళ్లరాదని అన్నారు. అధిక వర్షాలు కురుస్తున్నందున అర్ధరాత్రి కూడా అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అధికారులు అందరూ హెడ్ కోటర్స్ మైంటైన్ చేయాలని ఆదేశించారు.

ఈ టెలి కాన్ఫరెన్స్ జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగర్వాల్, శ్రీనివాస్ రెడ్డిలు, అడిషనల్ డీసీపీ అడ్మిన్ మల్లారెడ్డి, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, బన్సీలాల్, రామ్మూర్తి, డిపిఓ దేవకీదేవి, డిఎం అండ్ హెచ్ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రహమాన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ మరియు నేషనల్ హైవే అథారిటి అధికారులు, డిస్టిక్ ఇరిగేషన్ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



**అక్షర విజేత సిద్దిపేట** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం బాగుంటుందని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని నాసరపురా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. సందర్శన లో భాగంగా ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్రాల పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకుని రికార్డ్లను మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసరాలను పరిశీలించడం జరిగింది , అనంతరం ఆరోగ్య కేంద్ర పరిధిలో, మలేరియా జ్వరాలు డెంగ్యూ/వైరల్/ఇతర వ్యాధుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డెంగీ కారక దోమల ప్రభావిత ప్రాంతాలు, ఔషధాల లభ్యత %డ% ర్యాపిడ్ టెస్ట్ కిట్లు, బ్లడ్ బ్యాంక్/ప్లేట్లెట్ లభ్యత గురించి సమీక్షించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో తీసుకోవలసిన నివారణ చర్యలపై దృష్టి సారించాలని, గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నారని తెలియచేశారు మరియు సీజనల్ వ్యాధుల నియంత్రణలో చర్యలు తీసుకోవడం మరియు జ్వర సర్వే చేయడం మరియు అన్ని చోట్ల సంబంధిత డిపార్ట్మెంట్ లు సమన్వయం చేసుకొని నీరు నిలిచిపోయే ప్రదేశాలను గుర్తించి శుభ్రం చేయడం లాంటి కార్య క్రమాలు చేపట్టాలని, అన్ని గ్రామాల్లో డ్రై డే నిర్వహించాలని, అవసరం ఉన్నచోట ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకొచ్చిన జాగ్రత్తల పైన అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి శ్రీకల వైద్య సిబ్బంది, వైద్యాధికారి అధికారులు పాల్గొన్నారు.

అక్షర విజేత



# చదువులమ్మ అనగోని ధరణి ప్రియకు అభినందనల వెల్లువ

**-నీట్ పీజీ ఎంట్రన్స్ ఫలితాల్లో సీటు సాధించిన ధరణి ప్రియ**

**-అనగోని ధరణి ప్రియను అభినందిస్తున్న మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్, బీసీ సంఘం నేత వేముల మహేందర్ గౌడ్**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** ఇటీవల ప్రకటించిన నీట్ పీజీ ఎంట్రన్స్ ఫలితాల్లో సైదాపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అనగోని సదానందం గౌడ్ కుమార్తె డాక్టర్ ధరణి ప్రియ ర్యాంకు సాధించి..పీజీ ఎంట్రెన్స్ లో సీట్ సాధించింది. మాజీ జెడ్పిటిసి కీ: శే: అనగోని వెంకట్రాజం గౌడ్ మనవరాలు పీజీ ఎంట్రెన్స్ లో సీట్ సాధించినందుకు గౌడ కులస్తులు ధరణి ప్రియను అభినందిస్తున్నారు. గౌడ జాతిలో పుట్టిన ఆణిముత్యంగా..కోహినూర్ వజ్రంగా బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పోన్నం ప్రభాకర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ లు అభివర్ణిస్తున్నారు. ప్రస్తుతం ధరణి ప్రియ యూపీఎస్సీ ద్వారా సెలెక్ట్ అయి ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ లో మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ధరణి ప్రియను ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పోన్నం ప్రభాకర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ లు అభినందించారు.

# అప్పుల బాధతో బండి శ్రీను గౌడ్ మృతి

**-దహన సంస్కారాలకు రూ.5 వేల రూపాయల విరాళం అందజేసిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ**

**-కష్టాల్లో ఉన్న నిరుపేదలకు నేనున్నానంటూ..భరోసానిస్తున్న జయశంకర్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ**

**-స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ఆయిలి మారుతీకి పలువురి మేధావుల ప్రశంసలు**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని వెంకట్రావుపల్లి (సి) గ్రామానికి చెందిన బండి శ్రీను గౌడ్ అప్పుల బాధ భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బండి శ్రీను గౌడ్ ది నిరుపేద కుటుంబం కావడంతో..దహన సంస్కారాలు చేయలేని పరిస్థితి ఆ కుటుంబానికి ఏర్పడడంతో..గ్రామంలోని ముఖ్యులంతా చందాలు సేకరిస్తున్న క్రమంలో..గ్రామంలోని కొందరు ముఖ్యమైన వ్యక్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ వెంటనే స్పందించారు. మృతి చెందిన బండి శ్రీను గౌడ్ స్వగృహానికి చేరుకొని..ఆ కుటుంబానికి నేనున్నానంటూ భరోసాను కల్పించారు. అతని దహన సంస్కారాలకు రూ. 5 వేల రూపాయలను విరాళంగా అందించారు. అలాగే బండి శ్రీను గౌడ్ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీనిచ్చారు. బండి శ్రీను గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని వేడుకుంటున్నట్లు, ఆయనకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆకాంక్షించారు. నిరంతర యజ్ఞంలా ప్రజాసేవలో దూసుకుపోతున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఐదు మారుతీని జిల్లాలోని పలువురు ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోషన్న, చిట్యాల మండల ఇన్చార్జి రాజు నాయక్, టేకుమట్ల మండలం ఇంచార్జ్ జెట్టి రమేష్, మొగుళ్లపల్లి మండల ఇన్చార్జి నేర్పటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మాన మహోత్సవం (ఇది ఒక ఆత్మీయ వీడ్కోలు...)



**అక్షర విజేత అదిలాబాద్ టౌన్:** అదిలాబాద్ పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో కొత్తూరి లక్ష్మణ్ ల్యాబ్ అసిస్టెంట్ శనివారం రోజున మధ్యాహ్నం పదవీ విరమణ పొందడం జరిగింది. పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిల్ కాండే, వైస్ ప్రిన్సిపాల్ గోవర్ధన్, స్టార్ ఫిఫ్టీ కోఆర్డినేటర్ మారుతి శర్మ, రిటైర్ ప్రిన్సిపాల్ నర్సింగరావు, ఉపాధ్యాయులు హరి రామ్, రాజేంద్రప్రసాద్, జహీద్, సతీష్, విశ్వనాథ్ ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన కొత్తూరి. పుష్ప లక్ష్మణ్ పుణ్యదంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచానికి నలుమూలల కై ఆకాశమే హద్దుగా అన్నట్లుగా వివిధ తారలను ఆణిముత్యాలను తయారు చేసే పరిశ్రమనే ఒక విద్యాలయం. అటువంటి విద్య వ్యవస్థ వృత్తిలో వీరు కూడా ఒక భాగమే అని ఆయన అన్నారు. చాలా బాధ్యతతో కుదుకున్నదని అన్నారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందజేయడంలో సైన్స్ ల్యాబ్ లలో ల్యాబ్ అసిస్టెంట్ లా సేవలుప్రత్యేక స్థానం కలిగి ఉంటాయని తెలియజేశారు. లక్ష్మణ్ గారి యొక్క జీవిత పాఠవాలు మనం గమనించినట్లయితే 18 సంవత్సరాలుగా ఐటిడిఏ ఆధ్వర్యంలో సేవలు అందించారు, ఆ తర్వాత మన గురుకులంలో ఉద్యోగం పొందిన తర్వాత ఆనాటి నుండి నేటి వరకు 21 సంవత్సరాలు తన పని విధానం, సేవాభావం పదవీపట్ల అంకుటిత దీక్ష, సమయపాలన తనకు తన తన ఉద్యోగ జీవితంలో తనదైన ముద్రని మిగిల్చాయి అని ఈ సందర్భంగా తెలియజేశారు. లక్ష్మణ్ గారి యొక్క పిల్లలకు మరియు గురుకుల సిబ్బందికి తన ఉపదేశంలో నా యొక్క విధి నిర్వహణలో తప్పు ఒప్పులను మన్నించాలని మరియు పిల్లలు తమ తల్లిదండ్రులను వారి ఆశయాలను చెరిపేయవద్దని మంచి అలవాటులను పెంపొందించుకొని చెడు అలవాటుని పారదోలి సమాజానికి భవిష్యత్తులో సేవ చేసే విధంగా కలెక్టర్లుగా ,ఐపీఎస్ లుగా, డాక్టర్లుగా మంచి ఉపాధ్యాయులుగా కావాలని ఎదగాలని ఆకాంక్షిస్తూ నన్ను ఎల్లప్పుడూ మీ సేవకుడిగా గుర్తుంచుకుంటారని మనసారా దీవిస్తూ ఆశీర్వదిస్తూ నా సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుడు జాహిద్ మాట్లాడుతూ ఇన్ని రోజులు మా యొక్క సంస్థలు మా కళ్ళ ముందు ఆరోగ్యంగా తను కనిపించాడు, ఇదే విధంగా చివరి క్షణాల వరకు మీరు మా లక్ష్మణ్ సార్ ని బాగా చూసుకోవాలని మా అందరి తరపున ఫ్యామిలీని కోరుతున్నాము. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు యోగేష్ దీక్షిత్, సంతోష్, శ్రీనివాస్, నాన్ టీచింగ్ సిబ్బంది కిషన్ రావు, రాజు, సత్యం, ఉపాధ్యాయులు జ్యోతి, సురేఖ, రాధిక నిషత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ లో ముందె వచ్చిన పెంక్షన్ల పండుగ



**అక్షర విజేత విశాఖ బ్యూరో::** గ్రేటర్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం లొ ప్రభుత్వం ఒకరోజు ముందుగానె పెంక్షన్ల ను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసె ఏర్పాటు చేసింది, రాష్ట్రం మొత్తం ఒకటవ తేదీన ఇవ్వాల్సిన పెంక్షన్లు ఆదివారం పడటంతొ ముందురోజు శనివారం ఉదయం నుంచి ఇంటింటికీ సచివాలయం సిబ్బంది వెల్లి పెంక్షన్లు అందజేసారు,దీనిలొ బాగంగా పశ్చిమ నియోజకవర్గం 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ చేతులమీదుగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేశారు, ఈసందర్భంగా దాడి రమేష్ మాట్లాడుతూ ఒకటవ తారీఖున పింఛన్లు అందజేయాల్సి ఉండగా ఒకటవ తారీఖు ఆదివారం పడటంతొ ముందురోజు శనివారం అందజేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి పెంక్షన్లు అందజేయడం కూటమి ప్రభుత్వ ద్యేయమనిఅన్నారు,ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి మొక్కను పెంచుతున్న వ్యక్తి అరెస్టు




**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** తాండూరు మండలం బోయపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారి ప్రక్కన ధాబా నిర్వహిస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన భటేశ్వర్ రాయ్ అనే వ్యక్తి తన ఇంటి పరిసర ప్రాంతాల్లో గంజాయి మొక్కను పెంచుతున్నట్లు సమాచారం అందడంతో తనిఖీ చేసి అదుపులోకి తీసుకోవడం జరిగిందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం భటేశ్వర్ నివాసం ఉంటున్న ఇంటి పెరటి తోటలో గంజాయి మొక్క పెంచుతున్నట్లు పక్కా సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి తనిఖీ చేయగా ఒక గంజాయి మొక్క, 44 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అట్టి వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. గంజాయి పండించడం, రవాణా చేయడం, గంజాయి సేవించడం నేరం అని అలాంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు, పెంచుతున్నట్లు సమాచారం తెలిస్తే తమకు తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# జోరుగా బీజెపి సభ్యత్వ కార్యక్రమాలు



**అక్షర విజేత జోగుళాంబ గద్వాల్:** ఈరోజు జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమ నిర్వహణ సమావేశాన్ని మండల అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి స్వప్న పాల్గొన్నారు జిల్లా కార్యదర్శి స్వప్న మాట్లాడితు సభ్యత్వ నమోదు ప్రక్రియ, అవసరం తెలియచేసారు. అందరూ బూత్ స్థాయిలో 200 తగ్గకుండా సభ్యత్వలు నమోదు అయ్యేలా చూడాలని, పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని కోరారు.ప్రపంచం లోనే ఆతి పెద్ద సభ్యత్వం వున్న పార్టీ బీజేపీ పార్టీ సెప్టెంబర్ 2 వ తారీకు సభ్యత్వం కార్యక్రమం ప్రారంభం అవుతుంది అత్యధికంగా సభ్యత్వాలు చేసి రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించే విధంగా అధికారికరం లోకి వచ్చే విధంగ కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి భూత్ అధ్యక్షులు రాఘవేంద్ర రంగస్వామి తిరుమల్ పరుశరాముడు తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు

# గంజాయి విక్రయదారులను పట్టుకున్న పోలీసులు




**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ లు తెలిపారు. శనివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు కనకదుర్గ కాలనీ, పాడుబడ్డ బీ టైపు క్వార్టర్స్ లో గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు వెళ్లి తనిఖీ చేయగా అక్కడ కొలిపాక అరవింద రెడ్డి, జాడి కిరణ్, వేల్పుల రాకేష్, మహమ్మద్ షఫీ అనే నలుగురు వ్యక్తులు కూర్చొని ఉండి పోలీస్ వారిని చూసి ఏదో కవర్ పట్టుకునీ పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే పోలీస్ వారిని పట్టుకుని వారి తనిఖీ చేయగా 355 గ్రాముల గంజాయి లభించిందని అన్నారు. కొంతకాలంగా వీరు తాగుడుకు బానిసై డబ్బులు సరిపోక వ్యాసనాలకు అలవాటు పడి గంజాయి తాగుతూ అధిక డబ్బులకు ఇతరులకు అమ్మడానికి రాగా పట్టుకున్నామని అన్నారు. వీరిని పట్టుకున్న మందమర్రి సీఐ శశిదర్ రెడ్డి, ఎస్ఐ రాజశేకర్, సిబ్బంధిని ఏసీపీ ప్రత్యేకంగా అభినందించినారు.

# డిగ్రీ కళాశాల దశ దిశను మార్చిన ఘనత గోపాల్ ది




**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ ప్రధానాచార్యులు, ప్రస్తుత కెమిస్ట్రీ అధ్యాపకులు ఎం. గోపాల్ డిగ్రీ వ్యవస్థలోనే ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నారని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అన్నారు. ప్రిన్సిపాల్ శంకర్ అధ్యక్షతన కళాశాల ఆవరణలో గోపాల్ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శంకర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల దశ దిశను మార్చిన ఘనత గోపాల్ కు దక్కుతుందని అన్నారు. ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఐడి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి చక్రపాణి, ఇతర ప్రిన్సిపాల్ లు జై కిషన్ ఓజా, శ్రీదేవి, పట్వర్ధన్, సంతోష్, కనకయ్య తదితరులు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు ప్రతి డిగ్రీ కళాశాలలో పనిచేసిన గోపాల్ మనందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన సేవలు మా అందరికీ గుర్తు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, జిల్లాలోని ఇతర డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లు డాక్టర్ వి చక్రపాణి, పట్వర్ధన్, సంతోష్, కనకయ్య, శ్రీదేవి, జై కిషన్ ఓజా, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జడ్జి కె.సాయురమాదేవి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



**అక్షర విజేత సిద్దిపేట** శనివారం సాయంత్రం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ లో జిల్లా జడ్జి కె. సాయు రమాదేవి ని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.జిల్లాలో జరుగుతున్న న్యాయ వ్యవస్థకు సంభందించిన విషయాల గుర్చి కాసేపు చర్చించారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం :: కందుల నాగరాజు



**అక్షర విజేత విశాఖ బ్యూరో::** మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకున్న వారమవుతామని,ప్రతి ఒక్కరూ మొక్కని నాటె బాధ్యత తీసుకుంటె రానున్న తరాల మన పిల్లలకు మంచి చేసిన వారమవుతామని 32 వ వార్డు జనసేన కార్పోరేటర్ కందుల నాగరాజు అన్నారు, సెప్టెంబర్ రెండవ తేదీన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా రాష్ట్రం అంతటా కూటమి నాయకులు మొక్కలు నాటె కార్యక్రమం చేపట్టారు,దీనిలొ భాగంగా గ్రేటర్ విశాఖ 32 వ వార్డు జనసేన కార్పోరేటర్ కందుల నాగరాజు చేతులమీదుగా వార్డు లొ పలు రకాల మొక్కలను నాటారు,అలాగె వార్డులో ప్రతీ ఒక్కరు మొక్కను నాటాలని విజ్ఞప్తి చేస్తూ మొక్కలు పంపిణీ చేసారు,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీ ,ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందచేయాలి

**-నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**




**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ** నారాయణపేట జిల్లా: ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం త్వరగా అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్ గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి బాధితులకు నష్టపరిహారం అందించడంలో ఎందుకు ఆలస్యం జరుగుతుందని సి సెక్షన్ సిబ్బందిని కలెక్టర్ ప్రశ్నించారు. గత ఆరు నెలలుగా బడ్జెట్ రాలేదని సి సెక్షన్ అధికారి కలెక్టర్ కు తెలిపారు. బడ్జెట్ వచ్చిన వెంటనే రెండు వారాలకోసారి నష్టపరిహారం చెల్లించాలని కలెక్టర్ సూచించారు. ప్రతీ మూడు నెలలకోసారి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలన్నారు. కాగా అంతకుముందు సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. జిల్లాలోని పోలీస్ స్టేషన్ ల వారీగా నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల గురించి తెలిపారు. 2023, 2024 సంవత్సరాలలో నమోదైన 25 కేసుల వివరాలను వెల్లడించారు. అయితే కేసులు ఎక్కువగా భూ వివాదాల కారణాలతోనే నమోదు అవుతున్నాయని ఎస్పీ చెప్పారు. ఎస్సీ ఎస్టీ కేసులను డి.ఎస్.పి నల్లపు లింగయ్య విచారిస్తున్నారని తెలిపారు. నమోదైన కేసులలో చాలా కేసులు మక్తల్ పరిధిలోనే ఉన్నాయన్నారు. తమ పోలీసు శాఖ పరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గత 3 నెలల నుంచి 8 గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ కు తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులలో నష్టపరిహారం రెండు విడతలుగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో దళిత సంఘం నాయకుడు ఆశప్ప మాట్లాడుతూ.. 1994లో జిల్లా కేంద్రం సమీపంలోని ఎర్రగుట్ట వద్ద దళితులకు ఇచ్చిన భూమి పట్టాలలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. నారాయణపేట, ఊట్కూర్ తహసిల్దార్లు, నారాయణపేట మున్సిపల్ కమిషనర్ వస్తే ఆ స్థలాన్ని తాము చూపిస్తామని ఆశప్ప చెప్పారు. గ్రామాలలో జరుగుతున్న చిన్నచిన్న ఘర్షణల కారణంగానే కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో మధుమోహన్,డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి అధికారి ఉమాపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ ఖలీల్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డి డబ్ల్యు ఓ జయ బాయి, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ సునీత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు!

**-భక్తులకు అన్నదానం నిర్వహించిన కొడకంచి బ్రదర్స్!!**





**అక్షర విజేత, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టి ముక్ల గ్రామ శివారులో అభయ అరణ్యంలో స్వయంబుగావెలసిన సహకారఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు కొడకంచి బ్రదర్స్ ఆధ్వర్యంలో జరిగాయి. వచ్చిన భక్తులకు శివంపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొడకంచి సత్యా గౌడ్ గారి కుమారులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ , రవీందర్ గౌడ్ ,నరసింహ గౌడ్, ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయఈవో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూఈ రోజుల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయాలని ఆలోచన చాలా తక్కువ మందికి వస్తుంది అనిఅన్నారు. కానీ శ్రీనివాస్ గౌడ్ బ్రదర్స్ కలిసి అన్నదానం చేయడం చాలా సంతోషించదగిన విషయం అని అన్నారు .అనంతరం అభినందించిఘనంగా సన్మానించారు. వీరికి ఎల్లప్పుడూ సహకార ఆంజనేయ స్వామి ఆశీర్వాదం ఉంటుందని ఆలయ చైర్మన్ ఆంజనేయ శర్మ, ఈవో సారా శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో పూజారి దత్తు శర్మ, రామకృష్ణ నారాయణ రావు,శివప్రసాద్ గౌడ్ , సాయి ,మణికంఠ గౌడ్ ,ప్రదీప్ గౌడ్, మరియు సహకార ఆంజనేయస్వామి దేవాలయమునకు విచ్చేసిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా దంపతుల ఆశీస్సులతో రాజకీయ అరంగేట్రం

**-భర్త నారగోని మురళి గౌడ్ పోద్బలంతో రాజకీయంలో రాణింపు**

**-అంచెలంచెలుగా ఎదుగుతూ..కొండా సురేఖమ్మ దీవెనలతో ముందుకు**

**-ప్రజల ఆశీస్సులను పొందుతున్న నారగోని స్వప్న మురళి గౌడ్**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** కొండా దంపతుల దివ్యమైన ఆశీస్సులతో..రాజకీయ అరంగేట్రం చేసిన నారగోని స్వప్న గౌడ్..భర్త నారగోని మురళి గౌడ్ ప్రోద్భలంతో రాజకీయంలో రాణిస్తున్నారు. నారగోని స్వప్న గౌడ్ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ముచ్చర్ల గ్రామంలో గౌడ సామాజిక వర్గానికి చెందిన చిర్ర భారతి-లక్ష్మయ్య దంపతులకు చిన్న కుమార్తెగా జన్మించింది. చిన్నతనం నుండే చదువులో రాణిస్తూ..రాజకీయ లక్షణాలను పునికి పుచ్చుకున్న సప్న గౌడ్ ఇంటర్ వరకు విద్యనభ్యసించింది. అనంతరం కుటుంబ సభ్యుల నిర్ణయం మేరకు నారగోని మురళి గౌడ్ ను వివాహం చేసుకుంది. వీరి దాంపత్య జీవితంలో ఇద్దరూ కుమార్తెలు జన్మించారు. కాగా గృహిణిగా ఉంటూనే..కుటుంబ బాధ్యతలను చక్కదిద్దుతూ..రాజకీయాలపై మక్కువ చూపించేది స్వప్న గౌడ్..గమనించిన భర్త మురళి గౌడ్ కొండా దంపతుల ఆశీస్సులతో ఆమెను 2009లో రాజకీయ రంగంలోకి దించారు. చిన్నప్పటినుంచి రాజకీయ ఆరాధ్య దైవాలుగ్గా భావించే కొండా దంపతుల నాయకత్వంలో పనిచేయడం ఎంతో ఇష్టంగా భావించిన స్వప్న గౌడ్..కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం విశేష కృషి చేసింది. 10 సంవత్సరములు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ..అధికార పక్షం పెడుతున్న ఎన్నో ఇబ్బందులను సైతం లెక్కచేయకుండా..పార్టీ కోసం కష్టపడి పనిచేసింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొండా సురేఖమ్మ గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించింది. ప్రస్తుతం ఆమె వరంగల్ నగర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా కొనసాగుతుంది. ప్రజాసేవతో అంచెలంచెలుగా ఎదుగుతూ తగిన గుర్తింపు పొందుతుంది స్వప్న గౌడ్..కొండా సురేఖమ్మ దీవెనలతో మరింత ముందడుగు వేయాలని..రాజకీయంలో రాణించాలని కొండా యువసేన నాయకులు, కొండా దంపతుల వీరాభిమానులు, నారగోని స్వప్న గౌడ్ అభిమానులు కోరుతున్నారు

# రాష్ట్రానికి రెడ్ అలర్ట్.. ఈ ప్రాంత ప్రజలు జాగ్రత్త..!




**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. మధ్య బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం శనివారం ఉదయం వాయుగుండంగా మారింది. దీని ప్రభావంతో ఇవాళ, రేపు తెలంగాణ రాష్ట్రానికి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందన్నారు. ఆదివారం తెల్లవారుజామున కళింగపట్నం, విశాఖపట్నం, గోపాల్‌పూర్ తీర ప్రాంతాల్లో తీరం దాటే అవకాశం ఉందన్నారు. ఈ వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రానికి రెడ్ అలర్ట్ జారీ చేశారు. ముఖ్యంగా నల్లగొండ, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నారాయణ పేట జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. అలాగే, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. శనివారం నాడు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్నారు. తెలంగాణలో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. కాగా, ఇప్పటి వరకు నారాయణపేటలో అత్యధికంగా 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

### రెడ్ అలర్ట్ ప్రకటించిన జిల్లాలివే..

కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్త గూడెం, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. ఇక ఆదిలాబాద్, కొమరం భీం అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సూర్యాపెట, మహబూబ్‌నగర్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నగర్ కర్నూల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# దూకుడు పెంచిన హైడ్రా

**-ఎంతటి వారైనా ఎవ్వరిని వదలం**

**-హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**- అమీన్ పూర్ లో సుడిగాలి పర్యటన**



**అక్షర విజేత పటాన్చెరువు** అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చెరువులు కుంటల పరిరక్షణే లక్ష్యంగా హైడ్రా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లల పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై అందిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని కూల్చివేస్తోంది.శనివారం నాడు హైడ్రా కమిషనర్ రంగనాథ్ అమీన్ పూర్ లో విస్తృతంగా పర్యటించారు. దీంతో, అక్కడ అక్రమ నిర్మాణాలపై క్షుణ్ణంగా రికార్డులను పరిశీలించారు. అమీన్పూర్ మున్సిపాలిటీలోని పెద్ద చెరువు, కుంటలను కమిషనర్ రంగనాథ్ తనిఖీ చేశారు. ఎఫ్టిఎల్ బఫర్ జోన్ నాలా కబ్జాలపై ఆరా తీశారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా నిర్మించిన కట్టడాల వెనక ఎంతవారు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యాఖ్యలతో బడా బిల్డర్లు నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. నోటీసులు అందించిన వెంటనే కూల్చివేతల చర్యలను ప్రారంభిస్తామన్నారు. చెరువులు కుంటలు నాళాల పరిరక్షణకు హైడ్రా పనిచేస్తుందన్నారు. అక్రమ నిర్మాణాలు ఎలా జరిగాయో అనుమతులు ఎలా వచ్చాయో సమగ్రంగా అన్ని విషయాలను బయటపెట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు. ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలు, చెరువులు కుంటలు నాళాలు కబ్జాకు గురయ్యాయి అన్న ఫిర్యాదులు అందితే ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆదాయ పెంపు పై అవగాహన సదస్సు



**అక్షర విజేత సిద్దిపేట** ఈ సమావేశానికి డబ్ల్యూఆర్ రెడ్డి రిటైర్డ్ ఐఎస్ఎస్ అధికారి, ఎపి-మాస్ సిఈఓ టిసిఎస్ రెడ్డి అతిథులుగా పాల్గొనడం జరిగింది.ముందుగా ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు వారి శాఖల సాగుభూమి వివరాలు,పంటల వివరాలు ఉత్పత్తి , ప్రభుత్వ పథకాల గురించి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించడం జరిగింది. నాబార్డు డీడీఎం జిల్లాలో ఏర్పడిన ఫీపీసీఎల్ వివరాలు మరియు నిర్వహిస్తున్న వ్యాపార ఆర్థిక లావాదేవీలు తో పాటు క్రెడిట్ లింకేజ్ మరియు ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రభుత్వ పథకాల గురుంచి వివరించడం జరిగింది.

ఇష్టాగోష్టిలో భాగంగా ఫీపీసీఎల్ లు ఎదురుకుంటున్న సమస్యల గురించి ముఖ్యంగా కనీస మౌలికసదుపాయాలు లేవని తెలిపారు. ప్రభుత్వం తరుపున ఫీపీసీఎల్ లకు కొనుగోలు కేంద్రాలు, గిడ్డంగులు, ప్రొసెసింగ్ యూనిట్స్ కావలిసిన లైసెన్స్ లను కల్పించాలని కోరారు.ఏపీమాస్ ప్రతినిధులు మాట్లాడుతూ కొత్త సాంకేతిక పద్ధతులని అవలంబించి వ్యాపార దృక్పథం తో ప్రణాళిక బద్ధంగా ఫీపీసీఎల్ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మరియు చైర్మన్ లు వారి సంస్థలను ముందుకు తీసుకుకెళ్లాలని సూచించారు .

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతా ఈ ఎప్ పిఓ ల ముఖ్య ఉద్దేశం రైతులు ఉత్పత్తిదారుల నుండి వ్యాపారా సంస్థలుగా మార్చుడమని అన్నారు. రైతులలో చైతన్యం రావాడానికి గ్రామాల్లో, మండలాల్లో 2, 4 ఎప్ పిఓ డైరెక్టర్లు, సిఈఓ లు సభ్యులు కలిసి సమావేశాలు నిర్వహించి విటి ప్రాముఖ్యత గుర్చి స్థానిక రైతులకు తెలపాలన్నారు.అలాగే ప్రతి సంవత్సరం ఎప్ పిఓ ల జనరల్ బాడి మీటింగ్ కండక్ట్ చెయ్యాలని ఆ మీటింగ్ కు జిల్లా అదికారులను ఆహ్వానిస్తే మీ యొక్క సమస్యలు తెలిపి వారి సలహాలు, సూచనలు మేరకు నడుచుకోవాలని తెలిపారు.

రైతుల ఆలోచన లో మార్పు తీసుకొచ్చి మార్కెట్ డిమాండ్ కి తగినట్లుగా వినూత్నమైన పద్దతిలో స్థానిక అవసరాలు దృష్టిపెట్టుకొని, పంటలు వెయ్యాలని తెలిపారు.వచ్చిన దిగుబడిని మార్కెటింగ్ చేయడం కోసం పలు కంపెనీలతో అనుసంధానం ఏర్పాటుచేసుకోవాలని ఇలా చేయడం వలన పండించిన పంటకు మంచి దర వస్తుందని తెలిపారు. రైతులను ప్రోత్సహించడానికి సక్సెస్ అయిన ఎప్ పిఓ ల పనులను క్షేత్ర స్థాయిలో చుపించాలని,

ఈ ఎప్ పిఓ లను అభివృద్ధి పథంలో నడపడానికి జిల్లా యాత్రాంగం తరుపున ఎలాంటి సహాయ సహకారాలైనా అందించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాబార్డు డిడిఎం నిఖిల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, జిల్లా ఉద్యానశాఖ అధికారి సువర్ణ, ఎల్డిఎం హరిబాబు , డీఆర్డీఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.....

# పడమటి శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి సేవా కార్యక్రమం







**అక్షర విజేత/మరికల్/ధన్వాడ ,** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో శ్రావణమాసం చివరి శనివారం ని పురస్కరించుకొని రైచూర్ రోడ్డు లో వెలసిన శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయ స్వామి సేవ కార్యక్రమం చాలా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, ప్రతి సంవత్సరం లాగానే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మరికల్ పట్టణ ప్రజలు, పురోహితులు, పెద్దలు,అన్ని కులా సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు,యువకులు, అందరూ పాల్గొని శ్రీ శ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు సాలే కర్లి కృష్ణయ్య ఆధ్వర్యంలో శాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా హనుమాన్ వాడలో వెలిసిన శ్రీ శ్రీ కోట్ల ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య డి ఈ ఓ శ్రీనివాస్ రెడ్డి



**అక్షర విజేత కొండపాక** కుకునూరుపల్లి..ప్రభుత్వ పాఠశాలలోనే అన్ని వసతులతో పాటు విద్యార్థులకు న్యాన్యమైన విద్య అందుతుందని సిద్దిపేట డిఇఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కుక్కునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీఎంఆర్ ఫౌండేషన్ అధినేత మహేందర్ రెడ్డి సహకారంతో పాఠశాలలోని డోర్లకు ఇనుప గ్రిల్స్ ను అమర్చి డిఇఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ మహేందర్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చేస్తున్న సేవను అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అన్నారు .ప్రభుత్వ పాఠశాలలో క్రీడా మైదానాలతో పాటు అన్ని వసతులు ఉన్నాయన్నారు.

# హనుమాన్ వాడ శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి సేవా కార్యక్రమం.



**అక్షర విజేత/మరికల్/ధన్వాడ ,** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో శ్రావణమాసం చివరి శనివారం ని పురస్కరించుకొని రైచూర్ రోడ్డు లో వెలసిన శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయ స్వామి సేవ కార్యక్రమం చాలా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, ప్రతి సంవత్సరం లాగానే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మరికల్ పట్టణ ప్రజలు, పురోహితులు, పెద్దలు,అన్ని కులా సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు,యువకులు, అందరూ పాల్గొని శ్రీ శ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు సాలే కర్లి కృష్ణయ్య ఆధ్వర్యంలో శాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## కుక్కునూరు పల్లి లో శ్రావణ శనివారం పూజలు



అక్షర విజేత కొండపాక కుకునూరు పల్లి మండల కేంద్రంలో మాస శివరాత్రి శని త్రయోదశి చివరి శ్రావణ శనివారం పురస్కరించుకొని భగవాన్ శ్రీ సత్య సాయి భజన మండలి లో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్థానిక శివాలయంలో శివలింగానికి పంచామృత అభిషేకం. నువ్వుల నూనెతో అభిషేకం. పుష్పార్చన అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి భజన మండలి భక్తులు . భగవద్ బంధువులు అధిక సంఖ్యలో హాజరై స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం అన్నదాన కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి సేవా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు అయినారు

## పోషణ మాస ఉత్సవం పై అంగన్వాడి టీచర్లకు శిక్షణ!

### ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష.!!



అక్షర విజేత ,శివంపేట. శివంపేట సెక్టార్ పరిధిలో అంగన్వాడి టీచర్లకు బీక్య తండా అంగన్వాడి కేంద్రం లో నెలవారి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెప్టెంబర్ 1 నుండి 30వ తేదీ వరకు నిర్వహించబడే పోషణ మాస ఉత్సవం గురించి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు ప్రతి అంగన్వాడి కేంద్రంలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించడం జరిగింది .అనంతరం పోషణ మాసం సందర్భంగాలి ఏక్ పెడ్ - మాకే నామ్లి అనే నినాదంతో భిక్యా తండాలో మొక్కలు నాటడం జరిగింది ఈ. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల కృష్ణ దేవాలయానికి 278 గ్రాముల వెండి వితరణ



అక్షర విజేత పిట్లం. గోపాల కృష్ణుడి దేవాలయానికి 278గ్రాముల వెండి షట్టగొప్పం బహుకరణ కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని బండపల్లి గ్రామంలో గల గోపాలకృష్ణుడి దేవాలయానికి బాన్సువాడకు చెందిన రామకృష్ణ హార్డవయిర్ షాప్ యజమాని నందుసేట్ 278 గ్రాముల వెండి శట్టగోపం బహుకరించారు. ఈ సందర్భంగా బండపల్లి గ్రామ పిట్లం మండల మాజీ ఎంపీపీ రజినీకాంత్ రెడ్డి గ్రామ కమిటీ పెద్దలు వారికి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ భగవంతుని ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని వారు దీవించారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు అప్పగింత

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి కాగజ్ నగర్ మండలంలోని ఈస్గామ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల నామ్ నగర్ కు చెందిన పవన్, అందేవెల్లికి చెందిన కిరణ్ ఇటీవల సెల్ ఫోన్లు పోగొట్టుకుని, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన ఎస్సై రామన్ కుమార్ సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్లను గుర్తించి, శనివారం బాధితులకు అందించారు. ఎస్సై మాట్లాడుతూ.. సెల్ ఫోన్ దొంగలించబడిన, పోగొట్టుకున్న వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలన్నారు.




## ఆనాడు ఎంతో వైభవపేతంగా కొంగుబంగారంగా పేరు ప్రఖ్యాతిగాంచి నేడు ఆదరణకు దూరం

అక్షర విజేత:నర్సింహులపేట ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లానర్సింహులపేట మండల కేంద్రంలో చిన్న తిరుపతిగా పేరు ప్రఖ్యాతలుగావించిన శ్రీ వేంకటేశ్వర స్వామి, 28-07-1968 నాడు స్వయంబుగా వెలసిన రోజు నుండి దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ అశేష భక్తజనం యొక్క విశ్వాసం,నమ్మకం చూరగోని మొక్కితే వరాలిచ్చే, కొంగు బంగారంగా,కోరికలు తీర్చే స్వామిగా భక్తుల హృదయాలలో నిలిచాడు. సంతానం లేని దంపతులు తమకు సంతానం కలిగితే స్వామి పేరు పెట్టుకుంటామని మొక్కేవారు స్వామి అనుగ్రహం వల్ల సంతానం కలగగానే మగ పిల్లలైతే వెంకన్న, శ్రీనివాసు ఆడపిల్లలైతే పద్మావతి అలివేలు మంగమ్మ ని పేర్లు పెట్టుకొని స్వామివారికి ఊయల తొట్టెలు కోడెలను సమర్పించేవారు అంతటి ఘన కీర్తి ఉన్నటువంటి దేవాలయానికి భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని అప్పటి చెన్నూరు శాసనసభ్యులు నెమరుగోమ్ముల యతిరాజా రావు టీటీడీ దేవస్థానం వారితో సంప్రదింపులు జరిపి దేవాలయ అభివృద్ధి కొరకు కావలసిన నిధులు మంజూరు చేయించి ఆలయ అభివృద్ధికి బాటలు వేశారు, తదుపరి వచ్చిన తన తనయుడు ఎం. ఎల్. ఎ హెూదాలో %చీ%.సుధాకర్ రావు ఆలయ అభివృద్ధిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి. దేవాలయ ప్రాంగణంలో 12 లక్షల రూపాయల వ్యయంతో కళ్యాణ మండపం మంజూరు చేయించి నిర్మించడం జరిగింది. మరియు సీ.సీ రోడ్లు నిర్మించడం జరిగింది, తాజా మాజీ డోర్నకల్ శాసనసభ్యులు రెడ్యానాయక్ ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించి స్వామివారి కల్యాణ మండపం ముందు పది లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మించడం జరిగింది ఇది ఒకఅప్పటి వైభవం



### ఇప్పుడు ఎటు చూసినా జుగుప్సాకరమైన పరిస్థితులు

భక్తులు తమ ఇంట్లో సమస్యలతో ఆర్థిక మానసిక ఇబ్బందులతో దైవ సన్నిధికి కుటుంబ సమేతంగా కొంత సమయం గడపాలని మానసిక ప్రశాంతత లభిస్తుందని దైవ సన్నిధికి ఎంతో సుదూర ప్రాంతాల నుండి వస్తే ఆలయ ప్రాంగణంలోకి రాగానే ప్రశాంతత ఏమోగానీ,...ఆలయ ప్రవేశ ప్రధాన ద్వారం పక్కనే వాహన పూజలకు వాడిన పూజ సామాగ్రి వ్యర్థాలు, భక్తుల సమర్పించిన తలనీలాలు అక్కడేవేయడం వలన వ్యర్థాలతో కంపు వాసనలతో స్వాగతం పలికిన తీరుగాఉంటుందని,కాస్త చెట్ల క్రింద నైనా సేదా తీరుదామని ఏచెట్టు కిందకు వెళ్లిన విందులు వినోదాలతో వదిలేసిన వ్యర్థ పదార్థాలతో దుర్గంధంతో ముక్కుపుటాలు అదిరే విధంగా వాసనలు, అ సాంఘిక కార్యకలాపాలకు అడ్డాగామారి మందుబాబులు తాగి పడేసిన మందు సీసాలు, దర్శనమిస్తున్నాయని, వెరసి మొత్తానికి ఆలయప్రాంగణం జుగుప్సాకరమైన పరిస్థితులను తలపిస్తున్నాయి

### మౌలిక వసతుల కల్పనలో కార్యనిర్వహణ అధికారి విఫలం

మహిళలు స్నానమాచరించడానికి ప్రత్యేకమైన స్నాన ఘట్టాలు లేవు మహిళలకు పురుషులకు కలిపి ఒక్కటే నీటీ కుళాయి, మహిళలు దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక గదులు లేవు.. కనీసం భక్తుల యొక్క ఇబ్బందులు E.O కన్నా చెప్పుదామనుకుంటే అందుబాటులో ఉండరని ఇకనైనా ఈవో అందుబాటులో ఉండాలని భక్తులు ఆవేదన వెళ్లబుచ్చుతున్నారు.

### ధర్మకర్తల మండలి లేకపోవడమే కారణమా..?

ఆలయ అభివృద్ధిపై సరైన పర్యవేక్షణ లేకపోవటమే దీనికి నిదర్శనమని, ఇకనైనా జాప్యం వీడి డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ దీనిపై దృష్టి సారించి ధర్మకర్తల మండలి ఏర్పాటు చేయాలని భక్తులు కోరుకుంటున్నారు

## అన్నభావు సాఠే జయంతి ఉత్సవాలు



అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని కుర్ల గ్రామంలో సాహితీ సామ్రాట్, లోక్ శహీర్ అన్నభావు సాఠే జయంతి వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు రుసేగాం భూమయ్య పాల్గొన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన ప్రపంచంలోనే గొప్ప సాహితీవేత్త ప్రశంసించారు. ఆయన రచించిన రచనలు దేశ విదేశాల్లో మంచి ప్రజాదరణ పొందాయని తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారి కోసం ఎంతగానో కృషి చేశారని, ఆయన ఆశయ సాధన కోసం అందరం కలిసి శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డోంగ్లి మండల అధ్యక్షులు రాజు పటేల్, గజ్జు దేశాయ్, శివాయ పటేల్,అశోక్ పటేల్,మాజీ ఎంపీటీసీ గంగారాం, గ్రామ అధ్యక్షులు వెంకట్, పీరయ్య, విజయ్, మారుతి, భూమయ్య, కిషన్,తుకారాం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి ఎమ్మెల్యే కి పుష్పగుచ్చాన్ని అందజేసిన (ఎస్ఐ) క్రాంతి కిరణ్



అక్షర విజేత : పెద్ద వంగర, మహబూబాబాద్ ప్రతినిధి జిల్లా కేంద్రంలోని పెద్ద వంగర మండల పోలీస్ స్టేషన్ కి నూతన (ఎస్ఐ)గా బాధ్యతలు స్వీకరించిన (ఎస్ఐ) క్రాంతి కిరణ్ తొర్రూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా విధులు నిర్వహించాలని అన్నారు. ఎలాంటి అవినీతి జరిగినా ఉపేక్షించేది లేదు అని పార్టీలకు అతీతంగా పనిచేయాలని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలు ఆపద అని వొస్తే అన్యాయం జరగకుండా న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. మంచికి మారుపేరుగా మారి మరిన్ని విజయాలు సాధిస్తూ ప్రజల మేలు మరువకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపద అని వొస్తే ఐదు నిమిషాలలో ముందుండే విధంగా ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.

# భారీ వర్ష సూచన నేపథ్యంలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలి

**-కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు**

**-మండల స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలి:జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.
శనివారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు రాబోయే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక నేపథ్యంలో జిల్లాకి రెడ్ అలెర్ట్ ప్రకటించడం జరిగిందన్నారు.
గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు పనిచేసే చోట కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలని అన్నారు. మండల, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని అత్యవసర సేవలకు స్పందించి ప్రజలకు సేవలు అందించాలని ఆదేశించారు.
లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని వర్షాలు, వరదలు సంభవించినప్పుడు లో లెవల్ కల్వర్టులు, నీరు చేరిన రహదారులు దాటకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో ప్రజలను అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని తెలిపారు. పశు వులను మేతకు బయటకు వదల కుండా ఇంటిపట్టునే ఉంచాలని, వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు వ్యవసాయ పనులకు వెళ్ళొద్దని అన్నారు.
జిల్లాలో పలిమల, మహముత్తారం మండలాలు లోతట్టు ప్రాంతాల్లో ఉన్నాయని, ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. రాబోయే రెండు, మూడు రోజులు చాలా కీలకమని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.
వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. శిధిలావస్థకు చేరుకున్న ఇళ్లను గుర్తించి ప్రజలు నివాసం ఉండకుండా తరలింపు చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ కార్యదర్శులు అప్రమత్తంగా అంటూ ఎప్పటికప్పుడు తనకు నివేదికలు అందించాలని తెలిపారు.
జిల్లా, మండల స్థాయిలో అత్యవసర సమయాలలో వినియోగించుకునే విధంగా గజఈత గాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు.
జిల్లా స్థాయిలో 24 గంటలు పనిచేయు విధముగా కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఏదేని అత్యవసర సేవలకు 9030632608, 18004251123 కంట్రోల్ రూము నంబర్లకు కాల్ చేయాలని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ విజయ లక్ష్మి, ఆర్డీవో మంగిలాల్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతూ పట్టుబడ్డ నలుగురి అరెస్ట్

**-గంజాయి విక్రయ దారులను పట్టుకున్న రామకృష్ణాపూర్ పోలీసులు**

**-ప్రత్యేకంగా అభినందించిన బెల్లంపల్లి ఏసిపి రవికుమార్-**




**అక్షర విజేత రామకృష్ణాపూర్** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక సత్య సాయిబాబా గుడి వద్ద గల బి టైపు క్వార్టర్స్ లో గంజాయి, త్రాగుతూ అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం రాగా, రామకృష్ణాపూర్ సబ్-ఇన్స్పెక్టర్ జి.రాజశేఖర్ వెంటనే మందమర్రి సిఐ శశిదర్ రెడ్డి కి తెలియజేయాగ , సిఐ శశిదర్ రెడ్డి సూచనల మేరకు ఎస్సై. రాజశేఖర్ తమ సిబ్బందితో కలిసి పాడుబడ్డ బి టైపు క్వార్టర్స్ కనకదుర్గ కాలనీ కి వెళ్ళగా అక్కడ నలుగురు వ్యక్తులు కూర్చొని ఉండి పోలీస్ వారిని చూసి ఏదో కవర్ పట్టుకునీ పారిపోవాడనికి ప్రయత్నించగా, వెంటనే పోలీస్ లు వారిని పట్టుకుని వారి వద్ద ఉన్న కవర్ ని తనిఖీ చేయగా అట్టి కవర్ లో 355 గ్రాముల గంజాయి దొరికిందని అట్టి నలుగురి వ్యక్తుల వివరాలు తెలిపిన ప్రకారం. కొలిపాక అరవింద రెడ్డి, తండ్రి సత్యనారాయణ.ఇతని నివాసం పెద్ద%శీ%పేట గ్రామం, అంతర్గాం మండలం,జాడి కిరణ్ తండ్రి పేరు రాజయ్య,నివాసం ముర్మూర్ గ్రామం, అంతర్గాం మండలం ,వేల్పుల రాకేష్ తండ్రి మదునయ్య, నివాసం ఆదిలిపేట్ గ్రామం ,మందమర్రి మండలం,మహమ్మద్ షఫీ తండ్రి ఖాలీ,నివాసం ఆంద్ర బ్యాంక్ ఏరియా రామకృష్ణాపూర్ అని తెలిపారు. కొంతకాలంగా వీరు తాగుడుకు బానిసై డబ్బులు సరిపోక వ్యాసనాలకు అలువటు పడి , మత్తుకు బానిసై మత్తు కొరకు గంజాయి తాగుతూ,ఇక్కడకు వారి వద్ద ఉన్న గంజాయి ని అమ్మడానికి వచ్చినప్పుడు పట్టుకున్నామని తెలిపి నారు. ఇట్టి గంజాయిని అమ్ముతున్న వారిని పట్టుకున్న మందమర్రి సర్కిల్ సీఐ శశిదర్ రెడ్డి ని , రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేకర్ ని , సిబ్బంధిని. బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్. ఐజీ. మంచిర్యాల డి.సి.పి భాస్కర్. ఐ.పిఎస్.అదేశాల మేరకు ఎవరైనా గంజాయి త్రాగిన ,అమ్మిన, సరపర చేసిన వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకొనబడును అని, అలాగే తల్లిదండ్రులకు విజ్ఞప్తి ఏమనగా వారి పిల్లల పట్ల శ్రద్ధ కలిగి వారి యొక్క రోజు దినచర్యలను గమనించి వారి ప్రవర్తనలో ఏవైనా అనుమానం కలిగినచో సంబంధిత పోలీస్ స్టేషన్ కి తీసుకువస్తే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారిని డి అడిక్షన్ సెంటర్లకు పంపుతారని ఒక ప్రకటనలో తెలియ జేసినారు.

# సదాశివ నగర్ మండల్ లింగంపల్లి గ్రామాన్ని సందర్శించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్

**-బయో ప్రొడక్ట్స్ కంపెనీ శంకుస్థాపన చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ మరియు కామారెడ్డి జిల్లా కలెక్టర్ అశ్విస్వాగన్**



**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం సదాశివానగర్ మండలం లింగంపల్లి గ్రామం టి ఎస్ ఎల్ ఎల్ సి ఇండస్ట్రియల్ జోన్ లో వివేక్ బయో ప్రొడక్ట్స్ కంపెనీ కి శంకుస్థాపన చేసిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ మరియు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఈ సందర్భంగా స్థానిక ఏమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ తాను ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మొట్టమొదటి ఇండస్ట్రీ ఏర్పాటు కానున్న సందర్భంగా ప్రజలకు అభినందనలు తెలిపారు. తాను ఏమ్మెల్యే గా గెలిపిస్తే ఇండస్ట్రీ తీసుకొచ్చి ఈ ప్రాంత యువతకు ఉద్యోగావకాశాలు కలిపిస్తాను అని ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు 2023 ఎన్నికలో ఇచ్చిన హామీ గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట మేరకు లింగంపల్లి గ్రామం టీఎస్ ఎల్ఎల్సి ఇండస్ట్రియల్ జోన్ వివేక్ బయో ప్రొడక్ట్స్ ఈరోజు శంకుస్థాపన జరిగింది అని అన్నారు. ఈ కంపెనీ ఏర్పాటుతో నియోజకవర్గ నిరుద్యోగ యువతకు 250 ఉద్యోగావకాశాలు లభిస్తాయి అని తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న విషయం ప్రజలకు గుర్తు చేశారు. నేటి వరకు ఎల్లారెడ్డి నియోజకవర్గ సుమారు 30 వేల రైతులకు 205 కొట్ల రుణమాఫీ జరిగింది అని తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణంలో 300 కుటుంబాలకు వచ్చే 10 రోజుల్లో డబుల్ బెడ్రూం ఇల్లు అందిస్తాము అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఎంపీ సురేష్ శెట్కర్, రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

# నవీన్ గుప్త సహకారం తో స్కూల్ భవన మరమత్తు పనులు

**పరిశీలించిన ఎంఈఓ బుచ్చ నాయక్**



**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని శివంపేట గ్రామములో మధ్యలో నిలిచిపోయిన ప్రభుత్వ పాఠశాలను విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పులిమామిడి నవీన్ గుప్త తన స్వంత డబ్బులతో పూర్తి చేస్తున్న విషయం తెలుసుకున్న శివంపేట మండల విద్యాధికారి బుచ్య నాయక్ నవీన్ గుప్త తో కలసి పాఠశాలని సందర్శించి నవీన్ గుప్త చేస్తున్న సేవని కొనియాడటం జరిగింది . రాజకీయ నాయకులు తమ ఓట్ల కోసం ఎన్నో సేవలు చేస్తారు కానీ పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచన చేసే నాయకుడు నవీన్ గుప్త అని అభినందించారు. ఈ కార్యక్రమం లో మండల ఎక్స్ కో ఆప్షన్ సభ్యులు దావూద్ , వంజరి నాగభూషణం , శివరామగౌడ్ , సోనూ , మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ , మధు , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు కచ్చితంగా చేయించాలి

**-హాస్టల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**-హాస్టల్ ను సందర్శించి వివరాలు తెలుసుకున్న ప్రత్యేక అధికారి రాజారత్మం.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** హాస్టల్లల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని,విద్యార్థులకు వైద్య పరీక్షలు కచ్చితంగా చేయించాలని ఆదేశించారు మండల ప్రత్యేక అధికారి రాజరత్నం..శనివారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఉన్న ఎస్సీ హాస్టల్ ను ప్రత్యేక అధికారి రాజరత్నం ఆకస్మిక తనిఖీ చేశారు.ఇందులో భాగంగా ఆహారం వండుతున్న ప్రాంతాన్ని పరిశీలించి,వార్డెన్ కు మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని సూచించారు.పరిశుభ్రత పట్ల ప్రతి రోజు నిర్వహించాలని ఆదేశించారు.తాజా కూరగాయలు వాడాలని అన్నారు.ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా వాటిని తొలగించాలని,మంచినీరు కాచి వేడి చేసిన తర్వాతనే ఇవ్వాలని సూచించారు.హాస్టల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని గ్రామ పంచాయతి కార్యదర్శిని ఆదేశించారు.ప్రత్యేక అధికారి వెంట ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి,వార్డెన్ రాధాకృష్ణ,పంచాయతీ కార్యదర్శి జగన్ ఉన్నారు..

# నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన బాలరాజు పౌల్ట్రీ ఫాంపై తగు చర్యలు తీసుకోండి



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** నిబంధనలకు విరుద్ధంగా కోరుట్ల మున్సిపల్ విలీన గ్రామమైన యకీన్ పూర్ స్తంభాల చెరువు అనుకొని ఎఫ్ టి ఎల్ పరిధిలో నిర్మించిన బాలరాజు పౌల్ట్రీ ఫామ్ పై తగు చర్యలు తీసుకోవాలని శనివారం కాంగ్రెస్ నాయకులు కోరుట్ల రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నాయబ్ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బఫర్ జోన్ పరిధి లో సమీప విశాలమైన స్తంభాల చెరువులో పౌల్ట్రీ ఫార్మ్ నిర్మించి అందులోని వ్యర్థాల ద్వారా స్వచ్ఛమైన చెరువు నీరు కలుషితం అయిపోతుందని కావున అట్టి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన బాలరాజు పౌల్ట్రీ ఫార్మ్ పై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లెం శంకర్ రెడ్డి, యకీన్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఉరుమడ్ల వెంకటి, కాశిరెడ్డి వెంకట్రెడ్డి, మ్యాదరి లక్ష్మణ్, జాగిలం భాస్కర్, సంపతి మల్లేశం, పొన్నం రమేష్ తదితరులున్నారు.

# సాయిబాబా ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**అక్షర విజేత పిట్లం** శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని చివరి శనివారం కావడంతో సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని కుర్తి గేటు సాయిబాబా ఆలయంలో ఘనంగా పూజా నైవేద్యాలు సమర్పించి ప్రవచనాలు ఆలకిస్తూ భజన కార్యక్రమాలు పాటలు పాడుతూ ఘనంగా నిర్వహించారు. మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆలయ నిర్వాహకులు గురూజీ నారాయణ కృష్ణ అప్ప లింగారెడ్డి పిట్లం మండలంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో (సెప్టెంబర్ 01, 02) ఆది, సోమవారాలు భారీ వర్షాలు కురుస్తాయన్న నేపథ్యంలో జిల్లాలోని ప్రాజెక్టులు, నది పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, వాగుల పరిసరాలలోకి పశువులను తీసుకెళ్ళరాదని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారులు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచితంగా షుగర్,బీపీ పరీక్షలు.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** బైంసా మండలం ఇలేగాం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురుకృపా ఒకేషనల్ కళాశాల విద్యార్థులు గ్రామ ఆరోగ్య దినోత్సవం పేరుతో గ్రామస్తులకు ఉచిత బిపి,షుగర్ పరీక్షలు,ఔషధ మొక్కల పరిచయం మరియు వితరణ,వివిధ దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసే యోగా పద్ధతుల గురించి గ్రామస్తులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వంశీ,గ్రామ మాజీ సర్పంచ్ ముత్యం,గ్రామ ప్రజలు. రాజేశ్వర్,గురుకృపా ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,కళాశాల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే రామారావు అన్నారు. బైంసా పట్టణంలోని ఆయా వార్డుల్లో ప్రతిష్ఠించబోతున్న గణనాథులను నిమజ్జనానికి తరలించేందుకు ఆయా శాఖల అధికారులు, హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ.పోలీసు. ఫైర్.ఎక్సైజ్. మున్సిపల్.ఎలక్ట్రికల్, ఆరోగ్య శాఖల అధికారులు.హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులతో వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై, సమీక్షా మరియు శివాజీ విగ్రహ పనుల ప్రారంభ చర్చ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ బైంసా పట్టణంలో ప్రతిష్ఠించిన వినాయకులను పరిధిలోని గడ్డెన్న వాగు ప్రాజెక్టు లో నిమజ్జనం చేసేందుకు నిర్ణయించడం.గణేష్ నిమజ్జనంలో వార్డులో కరెంట్ తీగల మరియు రోడ్లు వల్ల చాల ఇబ్బందులు ఎదురవుతాయి.అలాగే ఎక్సైజ్ అధికారులు నిమజ్జనం సందర్భంగా వైన్‌షాపులు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.శాంతి భద్రతలపై దృష్టిసారించాలని, ఆదేశించారు. వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్. ఆర్డిఓ కోమల్ రెడ్డి.తాహసిల్దార్ ప్రవీణ్ కుమార్.మున్సిపల్ వైస్ ఛైర్మన్. మొహమ్మద్ జాబీర్ అహ్మద్. మున్సిపల్ కమిషనర్.హిందూ ఉత్సవ సమితి సభ్యులు. కౌన్సిలర్లు.ఐదవ వార్డ్ కౌన్సిలర్ సయ్యద్ ఇర్ఫాన్.విజయ్.ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఫైజుల్లా ఖాన్. ఇంతియాజ్. బిజెపి పట్టణ అధ్యక్షుడు ఏను పోతుల మల్లేష్. తదితరులు పాల్గొన్నారు.

# నిద్రా మత్తు లో ఎక్సైజ్ అధికారులు.

## –గంజాయి అమ్మకాలపై నిఘా ఏది? వ్యసనలా భారిన పడుతున్న యువత.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.** బైంసా యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఇటీవల అసెంబ్లీలో చర్చ జరిగిన విషయం తెలిసిందే. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మత్తు పదార్థాల నివారణ కు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ముధోల్ నియోజకవర్గంలో గంజాయి, మత్తు పదార్థాల వినియోగం పెద్ద మొత్తంలో ఉన్నట్లు తెలుస్తుంది... నియోజకవర్గంలోని బైంసా పట్టణంతో పాటు మండల కేంద్రాల్లో, గ్రామాల్లో గంజాయి బారిన యువత పడుతున్నారని పెద్ద మొత్తం లో ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి... అయితే ఎక్సైజ్ గంజాయి అమ్ముతున్నవారిపై ద్రుష్టి పెట్టకుండా ఇతర పనుల్లోనే బిజీ గా ఉన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.. అయితే బైంసా పట్టణ కేంద్రం నుండి గ్రామాలకు గంజాయి తరలిస్తున్నట్లు ప్రజలు చర్చికుంటున్నారు.. గ్రామాల్లో జులాయిగా తిరిగే యువత బైంసా పట్టణ శివారులో ఉన్న బోకర్ రోడ్డు పాత చెక్ పోస్ట్ హెూటళ్లల్లో యువత రాత్రి వేళలో గడపడాన్ని ఒకరకంగా అనుమానమే గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారు.. ఊరి పోలిమేరల్లో గంజాయికి బానిసైన యువత గుమిగూడి రాత్రి వేళ మద్యం సేవించి పేకాట ఆడుతున్నారని ఈ విషయంలో సంబంధిత అధికార యంత్రంగం ద్రుష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు..

# ఎడతెరిపి లేని వర్షం కురుస్తునందున నియోజకవర్గం ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని

## –బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం విజ్ఞప్తి చేశారు



**అక్షర విజేత, తాండూరు** తాండూరు పట్టణ మరియు నియోజకవర్గ ప్రజలకు అందరికీ నమస్కారం భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శనివారం తాండూరు మున్సిపల్ శాఖ వారు డ్రైన్స్ కాలువలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకొని ఆస్తి నష్టం ప్రాణ నాష్టం కాకుండా చూడాలని, అదే విధంగా ఐరన్ స్తంభాలను కరెంట్ షాక్ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని కోరుకుంటున్నాను. ముఖ్యంగా చిన్న పిల్లల్ని వర్షం సందర్భంలో బయటకు రానీయకుండా చూడాలని చెప్పేసి వారి తల్లిదండ్రులకు కోరుకోవడం జరుగుతుంది. పాత కట్టడాలు పాత ఇండ్లు ఉన్నవాటిని పర్యవేక్షించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పేసి మున్సిపల్ శాఖ వారిని కోరడం జరుగుతుంది. మీ బిజెపి పార్టీ తాండూరు పట్టణ అధ్యక్షుడు. ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

# మద్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన జుక్కల్ ఎమ్మెల్యే

## –పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు సదుపాయాలు వైద్య సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా డెంగు,టైఫాయిడ్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు కావాల్సిన మందులు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. వైద్యులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు మురికి కాలువల్లో దోమల మందు పిచికారి చేయిస్తున్న మండల ఎం పీ ఓ. మహమ్మద్ మోజం హుస్సేన్.





అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి భైంసా మండలంలోని మాటేగాం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కమల ఆధ్వర్యంలో శనివారం గ్రామ పంచాయతీ సిబ్బందితో గ్రామంలోని మురికి కాలువల వద్ద దోమల మందు పిచికారి చేశారు అలాగే నీళ్లు నిలువ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేసి దోమల నివారణకు చర్యలు చేపడుతున్నారు. ఎం పీ ఓ. మహమ్మద్ మోజం మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని పాఠశాలల ప్రాంగణాలలో వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని,దోమలు వృద్ధి చెందకుండా నిరంతరం ఫాగింగ్, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థికి వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పిస్తున్నారు.విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. కార్యదర్శి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఇంటింటికి వెళ్లి ట్రాక్టర్ ద్వారా తడిచెత్త పొడి చెత్త సేకరిస్తామని అదేవిధంగా మురికి కాలువలు శుభ్రం చేస్తూ దోమల నీవారానకై మందు పిచికారి మరియు ఆయిల్ బాల్స్ వేసినట్లు అదేవిధంగా ప్రజల ఆరోగ్యం పై ఎప్పటికప్పుడు దృష్టి సాగిస్తున్నామని తెలిపారు.

# శనగ విత్తనాలపై డీలర్స్, రైతులు వ్యవసాయ అధికారులతో సమావేశం

**-రైతుల కోసమే రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ పనిచేస్తుంది**



అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని రైతు వేదికలో శనగ విత్తనాలపై డీలర్స్, రైతులు, వ్యవసాయ అధికారులతో తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేటి అన్వేష్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు శనగ విత్తనాలపై ఏ విధమైన సబ్సిడీ లేకుండా చేసిందన్నారు. ఈ ప్రభుత్వంలో తప్పనిసరిగా రైతులకు సబ్సిడీ ఇచ్చేలా ప్రభుత్వంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. మార్కెట్లో ప్రైవేట్ విత్తన కంపెనీలు అందించే ధరల కన్నా తక్కువ ధరలకు విత్తనాలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ అందించే విత్తనాలు నాణ్యమైనవి నమ్మకమైనవని, రైతులు వ్యవసాయ అధికారులు సంస్థకు సహకరించాలన్నారు. రైతుల అభివృద్ధి కోసమే రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సంధ్యారాణి, ఆదినారాయణ రెడ్డి, వినయ్,విష్ణువర్ధన్,పీసీసీ డెలిగేట్ విట్టల్ రెడ్డి, మండల అధ్యక్షులు గంగాధర్, కిసాన్ సెల్ అధ్యక్షులు సాయిని అశోక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు,వరద ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా తగు నిఘా పెట్టాలి

**-విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలి.**

**-భారీ వర్షాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్.**



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: జిల్లా వ్యాప్తంగా రెండు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున ఏ విధమైన ప్రాణ,ఆస్తి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ల శశాంక అధికారులకు ఆదేశించారు.జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నేడు జిల్లా సంబంధిత అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.రెవెన్యూ,మున్సిపల్, జిల్లా పరిషత్, ఇరిగేషన్,పంచాయత్ రాజ్,మెడెకల్,విద్యూత్ శాఖ,రోడ్ భవనాల శాఖ,మిషన్ భగిరథ అధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,,జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ఏ విధమైన ఆకస్మిక విపత్తు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలన్నారు.లోతట్టు,వరద ప్రాంతాల నుండి ప్రజలు వెళ్లకుండా తగు నిఘా పెట్టాలని అన్నారు. ముఖ్యంగా ఉదృతంగా పారే వద్ద మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తం చేయడంతో పాటు, మాన్ హెూల్ లను తెరవకుండా నిఘా ఉంచాలని ఆదేశించారు.లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు జిల్లాలో వరద ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాల నుండి ప్రజలను తరలించి పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసే విషయంలో ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.కలెక్టరేట్ లో 040-23237416 నెంబర్ తో కంట్రోల్ రూం ప్రజలు సౌకర్యాల నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఏదైన అవసరాలు,సమస్యలు ఎదురైతే సంప్రదించాలని తెలిపారు.

భారీ వర్షాలు, వరదల వల్ల తీసుకునే జాగ్రత్తలపై ప్రజలను ఎప్పటికప్పుడు ప్రసార మాధ్యమాల ద్వారా చైతన్య పరచాలని అన్నారు.గ్రామాలు, పట్టణాలలోని మంచి నీటి వనరులైన ట్యాంకులు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు,అంటూ వ్యాధులు ప్రబల కుండా బ్లీచింగ్ పౌడర్,క్లోరినేషన్ లను చేపట్టాలని తెలిపారు. వైద్య బృందాలను అప్రమత్తం చేయాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తగు మందులను సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్యధికారికి ఆదేశించారు.భారీ వరదలు,వర్షాల వల్ల కొన్ని చోట్ల చేరువులకు స్థానికులు గండ్లు పెట్టె అవకాశం ఉందని, దీనివల్ల లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈవిధమైన చర్యలను పాల్పడకుండా నీటిపారుదల శాఖ అధికారులచే పర్యవేక్షించాలని సూచించారు.పోలీస్, నీటిపారుదల శాఖ,విపత్తుల నిర్వహణ శాఖ,పంచాయితీ రాజ్ తదితర శాఖలతో కలసి సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు మరియు సంబంధిత శాఖ ల అధికారులు పాల్గొన్నారు..

# హైడ్రా సేవలను హెచ్ఎండిఏ పరిధి వరకు విస్తరించండి

**-ముఖ్యమంత్రిని కలిసి లేఖ ఇచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి.**

**-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: టియుఎఫ్ఐడిసి ద్వారా షాద్ నగర్,కోత్తూరు మున్సిపాలిటీలకు అదనపు నిధులు కేటాయించండంటూ కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా విన్నవించారు షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..నియోజక వర్గానికి హైడ్రా సేవల విస్తరణ,అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల కేటాయింపు గురించి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,,షాద్ నగర్ నియోజకవర్గంలోని హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న ప్రాంతాలకు హైడ్రా సేవలను విస్తరించడం ద్వారా ప్రభుత్వ భూములు మరియు నాలాలను అక్రమణాల నుంచి రక్షించవచ్చని కోరారు.హైదరాబాద్ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న షాద్ నగర్ కు హైడ్రా సేవలను విస్తరిస్తే మేలు జరుగుతుందని తెలిపారు. షాద్ నగర్ మరియు కొత్తూరు మున్సిపాలిటీలకు టియుఎఫ్ఐడిసి ద్వారా అదనపు నిధులు కేటాయించాలని కోరారు..


# వర్షాల కారణంగా ధారూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ధారూర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ విజయ్ కుమార్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి అకాల వర్షాల కారణంగా ధారూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ధారూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ అన్నారు. శనివారం ధరూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ, అకాల వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకూడదని పేర్కొన్నారు. తడి చేతులతో విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని అన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు నివసించరాదని పేర్కొన్నారు. రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పిడుగులు పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని, చెట్ల కింద ఉండకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా తిరుప్పావడ సేవా



అక్షర విజేత నర్సింహుల పేట మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో ఇంద్రకీలాద్రి పర్వతం పై వెలిసిన శ్రీ వెంకటశ్వరస్వామి సమేత పద్మావతి, అలివేలు మంగమ్మల ఆలయంలో మొట్ట మొదటిసారిగా తిరుప్పావడ సేవా (అన్న కూటోత్సవం) కార్యక్రమం శ్రావణ మాసంలోని శనివారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యానిర్వహాణాధి కారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ నందనాచార్యులు, రాంబాబు చార్యులు వేద మంత్రోచరణల మధ్య ప్రత్యేక పూజలు , అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి చక్కెర పొంగిలి, దద్దోజనం, పులిహోరతో పాటు పలు రకాల తీర్థప్రసాదాలు తయారు చేసి , స్వామి వారి మూలవిరాట్ , అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పలు రకాల పూలమాలతో, తులసీ మాలలతో అలకరించి తిరుప్పావడ సేవా (అన్నకూటోత్సవం) కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవాదాయ ధర్మదాయ శాఖ మహబూబాబాద్ జిల్లా పరిశీలకురాలు నందనం కవిత, తహశీల్దార్ చప్పిడి నాగరాజు,నాయీ బ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు ఎరనాగి రమేష్, మండల గిర్దవరీ అఖిల్, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం సిఐ ఎం నైలు.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.** నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం భైంసా గ్రామీణ సీఐ నైలు అన్నారు. శనివారం సాయంత్రం కుబీర్ మండలం చాత గ్రామంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 52 బైక్ లు స్వాదినం చేసుకున్నారు.సిఐ మాట్లాడుతూ నేటి యువత చెడు అలవాట్లకు బానిసై జీవితాలను భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత ఫోన్ కాల్స్ కు స్పందించవద్దన్నారు.

సాయంత్రం 4 గంటల సమయంలో కుబీర్ మండలంలోని చాత గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం సీఐ బైంసా రూరల్ నైలు గారి అద్వైర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ ప్రోగ్రాం కుబీర్ ఎస్సై రవీందర్. భైంసా రూరల్ ఎస్సై శ్రీనివాస్. కుంటాల ఎస్సై భాస్కర చారి. మరియు భైంసా రూరల్ సర్కిల్ కి చెందిన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు అనంతరం ఇందులో భాగంగా 52 టూ వీలర్స్ పత్రాలు చెక్ చేసి ఫైన్ లు ఉన్నవాటిని ఫైన్ లు కట్టించారు. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ఈమధ్య జరుగుతున్న చైన్స్ స్నాచింగ్ గురించి సైబర్ క్రైమ్ గురించి రోడ్ సేఫ్టీ గురించి మరియు రానున్న గణేష్ ఉత్సవాల గురించి మరియు ఎవరైనా అనుమానిత వ్యక్తుల తెలిసినచో వందకు డయల్ చేయాలని భైంసా రూరల్ సిఐ నైలు అన్నారు.

## మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**అక్షర విజేత ,రాయికల్ :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని మోడల్ స్కూల్ ను శనివారం రోజు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ వెళ్లే దారిలో రెండు రోడ్లు తెగిపోయినందున ముందుగా ఒక రోడ్డు నిర్మాణం కోసం ప్రణాళికలను సిద్ధం చేసి ఈ.జీ.ఎస్ కింద నిధులను మంజూరు చేసి,త్వరలోనే పని పూర్తి చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రహరి గోడ నిర్మాణం కోసం నివేదికలు తయారుచేసి పంపించాలని అధికారులను ఆదేశించారు.పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లను శానిటేషన్ చేయించాలని,విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఓ రఘువరన్, రాయికల్ ఎమ్మార్వో అబ్దుల్ ఖయ్యూం, ఎంపిడిఓ చిరంజీవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న వంపు వాగు

**-ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు**

**-వాగు ప్రవహిస్తున్నందున రాకపోకలు నిలిపివేసిన ఎస్ఐ ఉపేందర్**



**అక్షర విజేత: తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కంటయపాలెం గ్రామానికి వెళ్లే వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున రాకపోకలు నిలిపివేయడం జరిగింది. ఎవరు కూడా వాగును దాటే ప్రయత్నం చేసి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని, ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని వర్షాల కారణంగా రెడ్ అలర్ట్ ప్రకటించినందున ఎవరు ఇండ్ల నుంచి బయటికి వచ్చి ఇబ్బందులకు గురి కావద్దని వర్షాలు పడుతున్నందున చెట్ల కింద, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్ల కింద, ఉండవద్దని మరియు కరెంటు పోళ్లను ముట్టుకోకుండా కరెంటుకు దూరంగా ఉండాలని అన్నారు. కంటాయపాలెం వంపు వాగు ను పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్ఐ ఉపేందర్ సందర్శించారు.

## వారాంతపు పోలీస్ పరేడ్ మరియు దర్బార్ నిర్వహణ

**-ఆర్మడ్ రిజర్వ్ ఫోర్సు మరియు సివిల్ సిబ్బంది తో నిర్వహించిన పరెడ్ మరియు దర్బార్. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.**





**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో ఆర్మడ్ రిజర్వ్ ముఖ్య కార్యాలయము లో పోలీస్ సిబ్బంది తో పరేడ్ నిర్వహించారు. పరేడ్ నిర్వహించడం వల్ల సిబ్బందికి విధుల్లో క్రమశిక్షణ అలవర్చుకుంటారు మరియు శారీరక దృఢత్వం పెరుగుతుంది. తరువాత దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ.జి.జానకి షర్మిల సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించాలని సంబధిత అధికారులకు సూచించారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**-స్కూల్లలో,హాస్టల్లో గాని అసౌకర్యాలు ఉంటే నేరుగా విద్యార్థులు కంప్లైంట్ బాక్స్ లో మీ అభిప్రాయాలు తెలపండి .**



**అక్షర విజేత నర్సంపేట/** ఖానాపురం మండలం లోని అశోనగర్ గ్రామం ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల ఆవరణ,లోపల పరిశీలించిన కలెక్టర్, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించారా లేదా వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన, కాస్మెటిక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం రుచిగా, శుభ్రంగా ఉందా లేదా అని అడిగితెలుసుకున్నారు , కోడి గుడ్డు, పండ్లు ఆకుకూరలు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని వివరాలను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ఇంటర్ విద్యార్థులతో ముచ్చటించి విద్యార్థులు భయపడకుండా మీకు ఏదైతే అసౌకర్యాలు ఉన్నాయో కంప్లైంట్ బాక్స్ లో మీ లెటర్ పెట్టండి హాస్టల్ ప్రాంగణంలో , వంట చేసే పరిసర ప్రాంతంని పరిశీలించారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. పరిశీలించిన అనంతరం బియ్యంలో పురుగులు ఉండడం కుళ్లిపోయిన అరటి పండ్లు కనిపించడంతో కంగుదిన్న కలెక్టర్ విద్యార్థులకు పౌష్టిక హారం తాజా పండ్లను అందించాలని, హాస్టల్ ప్రిన్సిపాల్ మేనకను కోరారు. హాస్టల్ లోపల, హాస్టల్లోని టాయిలెట్స్, హాస్టల్ పరిశుభ్రతను పాటించాలని కలెక్టర్ సూచించారు లేని పక్షాన తగు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సూచించారు ..

అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

అశోక్ నగర్ గ్రామంలో ఉన్న పలు అంగన్వాడీ కేంద్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్,డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఒకటో నెంబర్ అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లల స్ట్రెంత్ రిజిస్టర్ తనిఖీ చేసి వంట గదులను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న పోషకాహారం పాలు, గుడ్లను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లో భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్ర కార్యకర్తలు ఎప్పటికప్పుడు తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు అందజేయాలన్నారు. అనంతరం జెడ్పీఎస్ఎస్ హైస్కూల్లో ఉన్న రెండవ అంగన్వాడీ కేంద్రని పరిశీలించారు పిల్లల స్ట్రెంత్ రిజిస్టర్ ను పరిశీలించారు వంట గదులను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న పోషకాహారం పాలు, గుడ్లను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లో భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్ర కార్యకర్తలు ఎప్పటికప్పుడు తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు అందజేయాలని వారికి సూచించారు అనంతరం చిన్నారులతోపాటు ముచ్చటించారు...

ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

జడ్పిపిఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనలతోపాటు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శార ఆదేశించారు శనివారం అశోక్ నగర్ గ్రామంలో ఉన్న ప్రైమరీ ప్రభుత్వ పాఠశాల వంటగదిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు అశోక్ నగర్ లో ఉన్న ప్రైమరీ పాఠశాలలో. పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి వండినటువంటి భోజనం ని శాంపిల్ తీసుకొని ఫుడ్ ల్యాబ్ కు పంపించాలని కలెక్టర్ ఆదేశించి తగు సూచనలు సలహాలు అందజేశారు. పాఠశాల స్టోర్ రూమ్ లో దుర్వాసన వస్తున్న దాన్ని గమనించిన కలెక్టర్ పాఠశాల విద్యా శాఖ అధికారి పనితీరుపై అసహనం వ్యక్తం చేసి స్టోర్ రూమ్ గదిలో దుర్వాసన వెదజల్లుతున్న దానిమీద నిర్ధారణ చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావఅతం కాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. .

ప్రాంగణం మొత్తం బురదమయంగా ఉండడంతో వెంటనే చర్యలు తీసుకోవాలని హై స్కూల్ ప్రిన్సిపాల్ కు సూచించారు అనంతరం త్రాగునీరు మీద మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరు వాడాలి లేక సాధారణ బోరు నీరు తాగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు

లిపల్లె దవఖానను తనిఖీ చేసిన కలెక్టర్,గ్రామంలో ఉన్న పల్లె దావకానను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మిక తనకి చేశారు. అనంతరం డాక్టర్ రిజిస్టర్లను పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది రోగులకు మందులు ఇస్తున్నారు ఎంతమందికి రోగనిర్ధారణ చేస్తున్నారనే కోణంలో రిజిస్టర్లలో నమోదు చేస్తున్నారా లేదా అనే విషయాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పేషెంట్లకు ఇస్తున్న మందులను పరిశీలించారు. మందుల స్టాక్ వివరాలను రిజిస్టర్ను పరిశీలించారు. ఎన్ని రకాల వ్యాక్సిన్స్ అందుబాటులో ఉన్నాయో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అందుబాటులో ఉన్న వ్యాక్సిన్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు పల్లె దవాఖాన డాక్టర్ ని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండలం. ఎమ్మార్వో, కిరణ్ కుమార్, ఆర్ఐ, సత్యనారాయణ వీఆర్ఏ లు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి** గణేష్ ఉత్సవాలు నిమజ్జనం కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక తో చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.శనివారం ఐడిఓసిలోని మినీ సమావేశ మందిరంలో గణేష్ ఉత్సవాలు నిమజ్జనం కార్యక్రమాలపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు, రెవెన్యూ) లెనిన్ వత్సల్ టోప్పో , డేవిడ్,సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 7వ తేదీన వినాయక చవితిని పురస్కరించుకొని గణేష్ ఉత్సవాల నిర్వహణ కొరకు విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పోలీస్, విద్యుత్ శాఖల ముందస్తు అనుమతులు పొందాలన్నారు.నవరాత్రులు కొనసాగే ఉత్సవాలలో ఎటువంటి అవాంతరాలు వాటిల్లకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు బాధ్యత వహించాలని వాలంటీర్లను నియమించు కోవాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు కాలువలు వద్ద పరిరక్షణకు సిబ్బంది కి విధులు కేటాయించాలన్నారు. మున్సిపల్ అధికారులను ఆదేశించారు.నిమజ్జనంలో గజ ఈత గాళ్లను మాత్రమే నియమించాలని మత్స్య శాఖ అధికారి ని ఆదేశించారు.పోలీస్ శాఖ క్రేన్ తోనే విగ్రహాలను నిమజ్జనం చేయించాలన్నారు.అగ్నిమాపక , విద్యుత్ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. వైద్య శాఖ అధికారులు శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.వినాయక ఉత్సవాల భద్రతకు సంబంధించి, పోలీసు, మునిసిపల్ సంస్థ , అగ్ని మాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి సమన్వయంగా పనిచేస్తూ, శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు.అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమన్వయ సమావేశంలో ఏఏస్పీ చెన్నయ్య, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు నరసింహారావు,అలివేలు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ అధికారి మధుసూదనరాజు ,జడ్పీ సీఈవో నర్మద,డిపిఓ హరిప్రసాద్,ఎక్సైజ్ అధికారి కిరణ్, ఆర్ అండ్ బీ ఈఈ భిమ్లానాయక్, ఐబీ ఈ ఈ సమ్మిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిదర్,మహబూబాబాద్, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, రవీందర్, శాంతి కుమార్,వెంకటస్వామి,నరేష్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్ మోహన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు భద్రకాళి,తదితరులు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com